అమృతాంజనవారి
శ్యామరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44 సంచిక 10 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO గురువారం 11-4-1957 Reg No M 1118 6 పేజీలు 7 నయాపైసలు

పదవుల గుత్తపద్ధతి ఇక సాగకపోవచ్చు

సింగపూర్ స్వపరిపాలన

కొత్త రాజ్యాంగంపై లండన్‌లో ఒప్పందం

లండన్, ఏప్రిల్ 9 సింగపూర్ కు జేరకతుణ, విదేశాంగ వ్యవహారాలు మినహా స్వపరిపాలన ఇచ్చే కొత్త రాజ్యాంగ స్వరూపం గురించి బ్రిటిష్ సింగపూర్ ప్రతినిధివర్గాల మధ్య ఒప్పందం కుదిరింది ఈ ఒప్పందం ప్రకారం వ్యాపార పాంస్కృతిక విషయాలపై అధికారం సింగపూర్ ప్రభుత్వానికే ఉంటుంది రాణి ప్రతినిధిగా (గవర్నరు) సింగపూర్‌కు చెందినవారినే నియమిస్తారు భద్రతా సమస్యలకు సంబంధించినంతవరకూ అంతర్గత భద్రతకు బాధ్యత సింగపూర్ ప్రభుత్వంపైనా, జేకరకుణబాధ్యత బ్రిటన్‌పైనా ఉంటాయి రెండింటికీ సంబంధించిన విషయాలను, మలయా ప్రతినిధిని బ్రిటిష్, సింగపూర్ ప్రతినిధులూ చేర్చిన సంయుక్త భద్రతామండలి నిర్ణయిస్తుంది

సింగపూర్ ప్రతినిధులు అయిదుగురూ గురువారంనాడు ఒప్పందంపై సంతకాలు పూర్తికాగానే లండన్ నుంచి బయలుదేరి స్వదేశం వెడతారు

30 మార్కుల విద్యాపద్ధతి చదువులే పోతున్నాయి

మండలిక వెంకటశాస్త్రి విచారం

[స్వకీయ విశేషిణి]

ఏలూరు, ఏప్రిల్ 8 "ప్రాచీన విద్యావిధానంలో, ఏ శాస్త్రంలో అధ్యయనించే వ్యక్తి ఆ శాస్త్రంలో నిష్ణాతుడు కావలసిందే-ఆ విధంగా ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క శాస్త్రంలో పారంగతుడే వాడు నేటి 30 మార్కులతో యోగ్యతా పట్టాలు సంపాదించే పద్ధతి కారిక లేదు

అవిధంగా ఒక్కొక విద్యలో పూర్ణ పాండిత్యం సంపాదించిన ఆరోగ్య అవకాశాలు నిటి శేషంవున పూర్వ విధంగా చదువుకునే వారి సంఖ్య దానాదికీ తగ్గిపోతోంది ఈ విషయంలో వెంటనే తగు చర్య తీసికొనక పోతే అలాటి పండితులూ, అసలు విద్యలూ మూడా కనుమరుగు అయిపోతాయి." అని, ఈ పాయంకాలం ఏలూరులో సంస్కృత పాఠశాల 15 వ వార్షికోత్సవాని కధ్యక్షత వహించిన శ్రీ మండలిక వెంకటశాస్త్రి అన్నారు

సభకు స్త్రీ పురుషులు సుమారు వేలు మంది హాజరయ్యారు

శ్రీ శాస్త్రి ఉపన్యసిస్తూ, నేటి కళాశాలలలో సంస్కృతం, తెనుగు అభ్యాసకులుగా ఉన్న వారి విద్యా క్రమానికే, ప్రాచీన గురుకులం పద్ధతికీ పోలిక ఏమీ లేదన్నారు ఏలూరు పాఠశాల రెండవ తరగతి చెందిన పాఠశాల ఇక్కడి విద్యార్థులలో కొన్ని శాస్త్రాల్లో పాండిత్యం సంపాదించిన వారున్నారు చదువు అనేది పద్ధతి ఉత్పన్నం కావాలని శాస్త్రిగారన్నారు

శ్రీ గరికిపాటి మల్లావధానులు "ఆధునిక కళాశాలలలోని అధ్యాపక వర్గానికి గురుత్వం వహించగల పండితులను ఈ విధమైన పాఠశాలలు తయారు చేస్తాయి ప్రభుత్వం మూడా సంస్కృతం పట్ల యిదివరకటి కన్న ఎక్కువ శ్రద్ధ చూపిస్తోంది కానీ వారి విధానాలు వేరు. వాటి ఉపయోగం చాలా పరిమితం కనుక ప్రాచీన విద్యావ సంపద భద్రంగా ఉండాలంటే, మనం ప్రస్తుతపు ఎర్పాట్లతో తృప్తిపడి లాభంలేదు ఈ లాంటి పాఠశాలనను పెలకొల్పి నిర్వహించాలి. సంవత్సరానికి రెండు లేదు మించిన వ్యయంగల ఈ పాఠశాల ఆర్థికస్థితే బాగా లేదంటే ఏమనగలం!" అన్నారు.

శ్రీ శంకర శ్రీ రామారావు, ఎక్ కోటయ్య నాయుడు, శ్రీ గ కేశవ మచంద్ర శాస్త్రి ఉపన్యసించారు విద్యార్థులు కొందరు తాము సంస్కృతంలో రచించిన వ్యాసాలు చదివారు

కాంగ్రెసు సంస్థ అధికారుల ఎన్నికకు కొత్త నిబంధనలు చేసే ఆలోచన

పార్లమెంటు, శాసనసభల సభ్యులు అధ్యక్ష కార్యదర్శులుగా తగరని నిర్ణయం?

ఇందోరు, ఏప్రిల్ 9 పార్లమెంటుసభ్యులుగాని, శాసనసభ్యులుగాని, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షు, కార్యదర్శిపదవులను వహించడం తగదని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించినట్లు, ఆ పద్ధతిని నిషేధిస్తున్నట్లు మధ్యభారత కాంగ్రెస్ వర్గాలవారు చెబుతున్నారు

ఈ విషయం మొన్న ఢిల్లీలో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో వచ్చిందనీ అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్, ఈ రెండు రకాల పదవులను వహిస్తున్న కాంగ్రెస్ వాదులవల్ల అటు పార్లమెంటు, శాసనసభల్లో పనినీ, ఇటు కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన పనినీ సరిగా నిర్వహించలేక పోతున్నారని అన్నారని గూడా విరు చెబుతున్నారు

ఈ సందర్భంలోనే శ్రీ ఢేబర్ ఇల్లా అన్నారట "పార్లమెంటు సభ్యులు శాసన సభల సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులుగా వుండటం తగదు ఇది ఇట్లా అటేకాలం సాగడానికి వీల్లేదు అయితే వివిధ రాష్ట్రాలలోను కాంగ్రెస్ సంఘాల సమీకరణం జరగకపోవడం వున్నది గనుక ఆ పని పూర్తి అయ్యేవరకూ, ఇప్పటి పద్ధతి సాగితే సాగవచ్చు కానీ ఆ తర్వాత సాగేందుకు వీలేదు"

పాతే ఇప్పుడు చేస్తున్న ఏర్పాట్ల ప్రకారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నవారు కాంగ్రెస్ శాసన సభా పక్షాలలో తమ హోదానుబట్టి సభ్యులవుతారు. ప్రతి రెండేళ్లకు పక్షానికి ఒకసారిరొటేషన్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కలుసుకొని మాట్లాడవలసి వుంటుంది శాసనసభలో ముఖ్యమైన విషయాలను తెస్తేటప్పుడు పాటేసి, ముందుగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గాలలో విధిగా చర్చకు పెట్టాలి

ఖమ్మం జిల్లాలో పశువ్యాధులు

ఖమ్మంపెట్టు, ఏప్రిల్ 8 పశువులకు సంబంధించే చీడపీడలు అనే పెద్ద రోగం నిర్మూలనకోసం, యేర్పాటు చేసిన ప్రణాళిక ననుసరించి, ఖమ్మం జిల్లాలో చీడపీడలు నిర్మూలనోద్యమానికి, ప్రణాళిక ప్రత్యేకాధికారి, శ్రీ పీ ఎల్ నారాయణరావు ప్రారంభం జరిపారు

ఖమ్మంజిల్లాలో, యీ వ్యాధి నిరోధక సంచారదళం ఒక్క సంవత్సరన్నర కాలం పనిచేసి, అన్ని గ్రామాల్లోని పశువులకుఉచితంగా టీకాలు వేస్తారని ప్రకటించారు

రైతుకు ప్రాణసమానమైన పశువుల సంరక్షణ నిమిత్తం అవసరమైన్నన్ని డాక్టర్ ఉద్యమంలో అంతా సహకరించాలని శ్రీ నారాయణరావు విజ్ఞప్తి చేశారు

జిల్లా పశువైద్యశాఖాధికారి శ్రీ కె యన్ నాయుడు ప్రసంగిస్తూ చీడపీడ వ్యాధి పశువులకు అనితరసాధ్యమైన కల్గించే అంటువ్యాధులనీ, దీనిని మూలంగా నిర్మూలించి పశు సంపదను కాపాడుకోవడానికి రైతులు యీ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలనీ కోరారు

సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చిత్రాపూరి లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు అనేకులు రైతులూ, స్థానిక ప్రముఖులూ వచ్చారు (స్వకీ)

అస్సాం కాంగ్రెస్‌పక్ష నాయకుడుగా మేధీ ఎన్నిక

షిల్లాంగ్, ఏప్రిల్ 10 అస్సాం రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్‌పక్ష నాయకుడుగా ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాం మేధీ తిరిగి ఎన్నికయ్యారు

బుధవారం, ఏప్రిల్ 9 సూర్యోదయం జరుపుకున్నాడని అమెరికా రాయబారి కార్యాలయానికి చెందిన కాపైన్ గ్రీవస్‌కు హంగరీ ప్రభుత్వం 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆజ్ఞ ఇచ్చింది

పాకిస్తాన్‌కు ఆయుధాలు ఇవ్వడంవల్ల జరిగే హాని

అమెరికాకు బౌల్స్ హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 9 పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న ఆయుధ సహాయంవల్ల, రష్యాకు వ్యతిరేకంగా సమిష్టి రక్షణశ్రేణి నిర్మాణానికి బదులు, భారతదేశం, పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్‌ల మధ్య విభేదాలు పెరిగి ఆ రాజ్యాలలో ఆ రాజ్యాలు ఆయుధపోటీకి దిగడం జరుగుతోందని పూర్వం భారతదేశంలో అమెరికా రాయబారిగా పని చేసివున్న శ్రీ చెస్టర్ బౌల్స్ వివరించడం చేశారు

శ్రీ బౌల్స్, అమెరికా ప్రతినిధి సభ శాఖకు విదేశీ వ్యవహారాల సంఘంలో మాట్లాడుతూ ఈ మాటలు అన్నారు ఈమధ్యనే ఈయన భారతదేశం, పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్, రష్యా పోలండు, యుగోస్లావియాలలో పర్యటించి వచ్చారు ఈ పర్యటన వైశాన్ని గూర్చి, ఈ సంఘానికి నివేదిస్తున్న సందర్భంలో, పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సహాయం మూట వచ్చింది

నేను రష్యాలో శ్రీ కృష్ణమేనన్ తో మాట్లాడాను ఆఫ్గనిస్తాన్‌కు సహాయం చెయ్యడంలో మీఉద్దేశం ఏమిటని అడిగాను మిమ్మల్ని అమెరికా వాళ్ళను అక్కడకు చేరనీయక పోవడమే అని ఆయన సమాధానం చెప్పారు పూర్వం బ్రిటిష్‌వాళ్ళతో తగవా వాపట్టేకన్నా, మీ ఆలోచనలు తీవ్రంగా వున్నట్లు వున్నాయి మళ్ళీ అడిగాను శ్రీ కృష్ణమేనన్ ఏమీ జవాబు చెప్పలేదు బుజాలు ఎగురవేసి వూరుకున్నారు అని శ్రీ బౌల్స్ ఈ సంఘానికి నివేదించారు

శ్రీ బౌల్స్ ఇంకా ఇలా అన్నారు రష్యావారు ఇప్పుడు ఆఫ్గన్ పైన్యానికి, విమాన బలానికి శిక్షణఇస్తున్నారు ఆర్థిక సహాయం అమేయంగా చేస్తున్నారు మనం పాకిస్తాన్‌కు చేస్తు సహాయం మనం అనుకున్న ఫలితాన్ని ఇవ్వడంలేదు స్థానికంగా అక్కడి రాజ్యాలలో తగాదాలు తెచ్చిపెడుతోంది రష్యాకు మంచి పేరును కల్పిస్తున్నది

మకారియోస్ ఏథెన్స్ ప్రయాణం

టూరీల్ (మెడిటేరేనియన్) ఏప్రిల్ 9 సైప్రస్‌లో బ్రిటిష్ నిర్బంధంనుంచి విడుదలైనప్రైస్ గ్రీక్ రాయకుడు ఆర్చిబిషప్ మకారియోస్ ఏథన్స్ (గ్రీస్) వెడుతూ దారిలో ఇక్కడఇవాళ దిగారు శ్రీమకారియోస్ ఇక్కడి భారతప్రతినిధిని (కాన్సుల్) కలుసుకొని కొద్దిసేపుమాట్లాడారు

ఏకగ్రీవంగా సంజీవరెడ్డి ఎన్నిక

మంత్రివర్గనిర్మాణం సమస్యపై 14 న ఢిల్లీ ప్రయాణం



("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 10 ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు నాయకుడుగా శ్రీ సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు నాయకత్వానికి శ్రీ సంజీవరెడ్డి పేరును డా॥ చెన్నారెడ్డి ప్రతిపాదించారు డా॥ ముల్పూరి రంగయ్య, శ్రీ మహబూబ్ అలీఖాన్ బలపరచారు

మంత్రివర్గ నిర్మాణం విషయం కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో సంప్రదింపులు జరపడానికి, యీ నెల 14 వ తేదిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీ వెడుతున్నారు

ఎన్నిక సభకు భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మాధవ నాయర్ అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర మంత్రుల శ్రద్ధ

పంత్, కృష్ణమీనన్ గుంటూరు వచ్చే అవకాశం

గుంటూరు, ఏప్రిల్ 10 నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని చూచేందుకు కేంద్ర మంత్రులు అవకాశ చూస్తున్నారనీ, త్వరలోనే శ్రీయుతులు బి కె కృష్ణమీనన్, బి జి పంత్ ఇక్కడకు వస్తారని తెలిసింది

ఇటీవల ఆంధ్రలో జరిగిన ఎన్నికల ఫలితాలు కాంగ్రెసు అధిష్ఠానవర్గానికీ, కేంద్ర ప్రభుత్వానికీ చాల ఆశ్చర్యం కలిగించాయనీ, ఆంధ్ర అంటే ఇప్పుడు వారికి చాలా చదభిప్రాయం ఏర్పడిందనీ శ్రీ కొత్త రఘురామయ్య తెల్పారు

ఎన్నిక సమయంలో శాసన సమ్యానిస్టులు ప్రజలకిచ్చిన హామీలను ఇప్పుడు వారు ఎంతవరకు అమలు జరుపుతారో చూడాలని ఢిల్లీలోని కాంగ్రెసుపెద్దలు విదేశీ రాయబారులు ఆసక్తి చూపుతున్నారని శ్రీ రఘురామయ్య అన్నారు.

ఉపాధ్యాయులున్నా- పెద్దల శ్రద్ధలేని ఫలితం

విద్యార్థుల ప్రవర్తనలపై ప్రధానోపాధ్యాయుని విజ్ఞప్తి

[స్వకీయ విశేషిణి]

గుడివాడ, ఏప్రిల్ 9 పాఠశాల పురమధ్యస్థమై ఉన్నదనీ, ప్రశాంత వాతావరణం విశాల ఆవరణగల మంచి భవనంలోకి మార్చడం అవశ్యమనీ, తమ పాఠశాలలో అత్యంత సమర్థులు నిపుణులైన ఉపాధ్యాయులుండీకూడా, విద్యార్థులలో క్రమశిక్షణలేక వారి తల్లిదండ్రుల సహకారం లభించక పరీక్షాఫలితాలు ఆశాజనకంగా ఉండటంలేదనీ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ దళిక గోపాలకృష్ణమూర్తి నిన్న పాఠశాల వార్షికోత్సవసభలో అన్నారు

శ్రీ సున్నపు లూకి పం పరకించారు బ్రహ్మానందం అధ్యక్షత వహించారు. శ్రీ కటారి సత్యనారాయణరావు పాఠశాలపరిశీలనం ఎనురవేశారు జిల్లాపరిషత్ సూపరింటెండెంటు శ్రీ కొనుతలపల్లి రెడ్డి సమక్షంలో పిల్లలు ఎ కి కీ. దళం అభినందన విన్యాసం చేశారు

శ్రీ పాలు సుబ్రహ్మణ్యంగారు ప్రాథమిక విద్య అవశ్యకతను గూర్చి ఉపన్యసించారు. శ్రీ చిట్టా కాళ్ళకృష్ణ శాస్త్రి విద్యావిధానంలో కావలసిన సంస్కరణలను వివరిస్తూ శీలం క్రమశిక్షణలేని విద్య రాణించదనికోరారు పాఠశాల విద్యార్థులు సంవత్సరమంతా ఇక్కడ చదివి పరీక్షకు బందరుకు వచ్చి వ్రాయడం విద్యార్థులకుగానీ, వారి తల్లిదండ్రులకుగానీ, పాఠశాలకు గానీ, గౌరవ హేతువుకాదనీ, విద్యార్థుల బాధ్యతతో పట్టుదలతో ముందు వాటికి గుడివాడకు పరీక్ష కేంద్రాలు తెచ్చుకొంటామని అన్నారు

గుడివాడకు పరీక్షా కేంద్రం తెచ్చుకోండి

శ్రీరామ పంచాయతీ రెడ్డి బహుమతులు పంచుతూ "ఈరోజులలో చదువుకు ప్రాముఖ్యం లేదనీ శీలంలో ప్రవర్తిస్తే పెద్దపెద్ద పదవులు గౌరవాలు పొందవచ్చునని, భర్తృహరి సుభాషితాలలో చెప్పినట్లు శీలం మంచిదైతే అతి గొప్పవి ఎట్లాగడ్డితినడో అలాగే విద్యార్థులు కూడా సింహాలుగా మెలగి పరీక్షలలో గడ్డితినరాదు" అన్నారు.

శ్రీ బ్రహ్మానంద విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ ప్రతినిధులు ప్రతి 15 రోజులకూ ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల పరిస్థితులు, ఉపాధ్యాయుల కష్టనిష్ఠురాలు వివరించి చర్చించి తగు సలహాలనిస్తూ సహకరిస్తే పాఠశాలకు చేటి సుస్థితి కొనసాగుతుందన్నారు

శ్రీ చిట్టా జానోదరశాస్త్రి దర్శకత్వాన 'శిబిరాజా' విన్యాస పాత్రధారులైన యాండీ ఆనే జాటీకలు ప్రదర్శించారు శ్రీ పాటూరి నాగభూషణం బందర్ల అర్పించారు.

కృతజ్ఞతాభివందనలు

"మాయాబజార్" చిత్రమును చూసి, ఆనందించి ఎందరో సహృదయులు, మిత్రులు, కళాభిమానులు, మమ్ములను ప్రశంసిస్తూ అభినందనలు తెలుపుతున్నారు

నిజానికి, ఈ అభినందనలు, ఈ చిత్ర విజయానికి ఎంతో ఉత్సాహంతో శ్రమించి కృషిచేసిన కథకులు, నటీనటులు, కళాదర్శకులు సంగీత దర్శకులు, నృత్యదర్శకులు, చాయాదర్శకులు, శబ్ద దర్శకులకున్నూ వీరందరి ప్రతిభనూ వినియోగించి, ఇటువంటి రసవత్తర మహోజ్వల చిత్రాన్ని తయారు చేసిన శ్రీ కె వి రెడ్డి గారికిన్నీ చెందవలసి ఉన్నవి

మరు చూపిన ఆదరాభిమానములకు వారందరి తరఫున మేము కృతజ్ఞతను తెలుపుతూ ముందు కూడా ఇలాగే మా ఆదరాభిమానములకు పాత్రులము కాగలమని విశ్వసిస్తున్నాము

ఇట్లు
నాగిరెడ్డి ... చక్రపాణి
విజయా ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు

N144

పెట్టుబడి సామగ్రి దిగుమతి

ఢిల్లీ పరతులు దుర్భరంగా ఉన్నాయట

కలోన్, ఏప్రిల్ 9 పెట్టుబడి సామగ్రి దిగుమతికి చెల్లింపుల విషయంలో భారత ప్రభుత్వం జనవరి నెలాఖరునుంచీ అమలు జరుపుతున్న పరతులూ నియమాలూ దుర్భరంగా ఉన్నాయనీ అని తమకు సమ్మతం కాదనీ పశ్చిమ జర్మనీ పారిశ్రామిక సమాఖ్య ప్రకటించింది

బాదం పూడిలో రెండు వర్గాల కొట్లాట

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 9 ఇక్కడికి 4 మైళ్లు దూరంలో ఉన్న బాదంపూడిలో మొన్న సాయంత్రం రెండు కక్షులకు చెందిన హరిజనులకు కొట్లాట జరిగింది, దెబ్బలు తగిలిన 10 మందిని తాడేపల్లిగూడెం ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో 4 గురు ప్రమాద స్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది ఊళ్లో పోలీసుబందోబస్తు చేశారు ఇంతవరకూ ఎవరినీ అరెస్టు చేయలేదు. (స్వ వి)

ఆంధ్రపత్రిక

కరూపైన మూసములో 1 4-57 తేదీ నుండి అదివారపు సంచికతో సహా చందా వివరములు.

	రూ	(వయా) పైసలు
సంవత్సర చందా	28	00
అర్ధ సంవత్సర చందా	14	00
త్రి మాసముల చందా	7	00
నెల చందా	2	50
విడి ప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		13
సచిత్ర వారపత్రిక		
సంవత్సర చందా	18	00
అర్ధ సంవత్సర చందా	6	50
విడి ప్రతి		25
భారతి (మాసపత్రిక)		
సంవత్సర చందా	12	00
అర్ధ సంవత్సర చందా	6	00
విడి ప్రతి	1	00

మేనేజర్, ఆంధ్రపత్రిక

వేలం నోటీసు

జిల్లా పోలీసు ఆఫీసు కాకినాడ

ఈ క్రింద సదువారించబడిన వివరములు గల ఒక పాత పోలీసు లారీలు కాకినాడ జిల్లాపోలీసు ఆఫీసువద్ద 18-4-57 తేదీని ఉదయం పదిగంటలకు కాకినాడ జిల్లా పోలీసు సెలవనల్ అసిస్టెంటువారి సమక్షమున వేలం చేయబడును సదరు వేలములో ఎవరు హెచ్చుగా పాడుకొందురో వారు తక్షణము పాట సొమ్ములో జాలువకంటు సొమ్ము జిల్లా పోలీసు ఆఫీసులో జమ కట్టవలయును. శేషించినధనము ట్రాన్సు పోర్టు కమీషనరు వారి పుత్తరవులైన ఒక వారం దినములలో కట్టవలయును అట్లు కట్టనియెడల ముందుగా కట్టబడిన డిపాజిట్ ధనము కోల్పోవుటయే గాక తిరిగి వేలం చేయుటవల్ల గవర్నమెంటు వారికి కలిగే నష్టమునకు కూడ బాధ్యులగుదురు

లారీ వివరములు

1. లారీ వివరము-ఫోర్డు ADC 850
2. ఎప్పుడు కొన్నది -1945
3. ఎన్నిమైళ్లు తిరిగినది-65948

రెండు

1. లారీ వివరము-షెవరులెట్.
2. ఎప్పుడు కొన్నది-1945
3. ఎన్నిమైళ్లు తిరిగినది 44,791

ఎల్. జె విక్టరు,
జిల్లాపోలీసు కాకాధికారి తూ॥గో॥ కాకినాడ

ప్రకటన

ఇందు మూలమున సమస్త జనులకు తెలియజేయడ మేమనగా వరంగల్లుజిల్లా మానుకోట తాలూకా పెద్దముప్పారం కాపరస్తులు శ్రీ చేపూరి సుకుందరావు గారు, నేను 6 (ఆరు) సంవత్సరముల కాలమునిగా ఉన్నప్పుడు వన్నె శాస్త్రోక్తముగా దత్తుచేసుకొని మాకు ఉపయుక్త వివాహాదులు చేసియుండిరి దత్తుకొనుట నుండి నేనూ, నా దత్తు తండ్రిగారైన శ్రీ సుకుందరావుగారూ కలిసి సమిష్టిగా ఉంటుయున్నాము ఇటీవల రెండు సంవత్సరముల నుండి మా పుత్రయులకూ కొన్ని అభిప్రాయ భేదములు ఏర్పడిన కారణంగా నాకు నష్టము కలుగజేయ వలయునే దురుద్దేశ్యముతో మా సమిష్టి కుటుంబమునకు చెందిన భూములను ఇతరులకు విక్రయం చేయుటకై సదరు సుకుందరావుగారు ప్రయత్నం చేస్తున్నారు కావున నా అంగీకారం, అనుమతి లేనిదే ఎవరైనా మా భూములను కొనిన యెడల అట్టి క్రయములు చెల్లనేరవనియూ, వాటిబాధ్యత నాపై ఉండజాలదనియు ఇందు మూలముగా తెలియజేయుచున్నాను

చేపూరి మురళీధరరావు,
పెద్దముప్పారం మానుకోట తాలూకా

సాహితీరంగంలో ఆకాశవాణి సేవ

కేంద్రమంత్రి ప్రశంస

చండీఘర్, ఏప్రిల్ 9 భారతదేశంలో ఆకాశవాణి ప్రసారకార్యక్రమాలను ఇంకా త్వరితంగా నడిపించాలన్న కార్యక్రమానికి అనుగుణంగా లక్నో, రాంచీ, కలకత్తా, కటక్, హైదరాబాదు, భూపాల్, జైపూర్ లలో కొత్తట్రాన్స్‌మిటర్ యంత్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఆల్ ఇండియా రేడియో ఏర్పాటుచేసిందని కేంద్రప్రభుత్వ సమాచారశాఖ మంత్రి డాక్టరు బి వి కేస్కర్ అన్నారు

ఆకాశవాణి జలంధర్ కేంద్రానికి అనుబంధంగా చండీఘర్ లో నిర్మించిన ఆకాశవాణికేంద్రం ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ డాక్టరు కేస్కర్ ఇట్లా చెప్పారు

"దేశమంతటికీ ప్రసారం కావలసిన కార్యక్రమాలకోసం మద్రాసు, బొంబాయిలో ఏర్పాటుచేసిన 100 కిలోవాట్ల ట్రాన్స్‌మీటర్లు త్వరలో పని ప్రారంభిస్తవి సంగీతం, కవిత్వంవంటి వాటి ద్వారా వివిధ రాష్ట్రాలూ సాంస్కృతికాభ్యున్నతికి అవకాశాలను రూపొందించడం ఆకాశవాణి ప్రధాన లక్ష్యం భారతీయ భాషల సాహిత్య అభ్యున్నతికి ఆకాశవాణి చేసినంత కృషి మరి ఏ ఇతర సంస్థా చేయలేదు వివిధ భాషల మధ్య పరస్పరావగాహనను రూపొందించి, ఒక భాషను మరొక భాషకు పరిచయం చేయడానికి కాయకిష్టులా ప్రయత్నిస్తున్నాం ఆకాశవాణి కేంద్రాలలో కవితా సమ్మేళనాలూ, సాహిత్య చర్చలవంటి వాటిని ఏర్పాటు చేయడం ద్వారా దేశంలోని ప్రముఖ సాహితీపరులమధ్య సుహృద్భావాన్ని పెంపొందించి, ఒకరినొకరికి పరిచయం చేయడానికి ప్రయత్నం జరిగింది దేశ ఐక్యతకు ఇది చాలాముఖ్యం ఇక ముందు కూడా ఈ కృషిని కొనసాగించ దలిచాం"

దేశభాషల పోషణే ప్రభుత్వ విధానం

కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 దేశభాషలను పోషించడమే ప్రభుత్వం యొక్క భాషా విధానం అని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జ నయిదీన్ ఇక్కడ ఆంధ్ర విద్యా సంఘం పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతూ అన్నారు

ఈ విధానాన్ని ప్రభుత్వం ఇట్లా నిర్ణయించుకోడానికి ఆయన రెండు కారణాలు చెప్పారు (1) దేశభాషల పెంపొందడం వల్ల జాతీయ జీవనం పరిపుష్టం అవుతుంది. (2) ఏ రాష్ట్రం వారికి ఆ రాష్ట్రం భాషలో విద్యను నేర్చుకునే అధికారం వుంది.

బార్‌కౌన్సిల్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 9 1957 మార్చిలో జరిగిన బార్‌కౌన్సిల్ పరీక్షలలో ఈ క్రింది నెంబర్ల విద్యార్థులు కృతార్థులైనారు

1 8 టు 10 12 14 15 19 21 టు 27 29 31 32 34 36 టు 46 48 టు 50 52 55 58 59 62 64 67 టు 69 95 టు 100

మొదటిపార్టు (సివిల్) 11 58 63 66 71 టు 87 91 టు 94

రెండవపార్టు (క్రిమినల్) 17 20 28 54 56 57 88 టు 90

కర్నూలు న్యాయవాది శ్రీ ఇ అయ్యపురెడ్డి వద్ద శిక్షణ పొందిన 4 వ నంబరు శ్రీ జి బాలకృష్ణయ్య మొదటి శ్రేణిలో కృతార్థులైనారు

27 వ నంబరు విద్యార్థి శ్రీ సి మృత్యుంజయరావు (వరంగల్లు) ద్వితీయ శ్రేణిలో కృతార్థులైనారు

సమితి మూలంగా శాంతిభగ్నమౌతుంది

కాన్బెర్రా, ఏప్రిల్ 9 ఇటీవల విశ్వరాజ్య సమితి అంతర్జాతీయ సమస్య విషయంలో విఫలమౌతున్నది గమనిస్తే క్షేమకర శాంతి, అంతర్జాతీయ న్యాయం భగ్నమౌతున్నట్లు బోధపడుతున్నదని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ రాబర్ట్ మెంజీస్ అన్నారు

సమితికి అంతర్జాతీయ వ్యవహారాలను అప్పగించడం ప్రమాదకరం అగ్ర రాజ్యాలూ చిన్న రాజ్యాల నాయకత్వం సమితికి అవసరం

ప్రపంచ శాంతి కామ్నెల్త్ రాజ్యాలూ అమెరికాల మధ్యమైత్రిపై ఆధారపడి ఉన్నది అందువల్ల బ్రిటన్ మొదలైన రాజ్యాలతో వచ్చిన విభేదాలను గురించి అమెరికా కాస్త దగ్గరగా ఆలోచించడం మంచిదని శ్రీ మెంజీస్ అన్నాయి.

పట్టణాల్లో నీటి సరఫరా

ప్రభుత్వ పరిశీలనలో ఉన్న పథకాలు

హైదరాబాదు ఏప్రిల్ 9 నల్లగొండ, భువనగిరి, మెదక్, నారాయణపేట, నిర్మల్, పురపాలక సంఘాలు మంచినీటి సౌకర్యాల ఏర్పాటుకు పరిశీలన జరిగి పథకాలు రచిస్తున్నారు గద్వాల, జగత్యాలలలో ఇంకా పరిశోధన జరగవలసి వుంది హామ్లగోట, నరసాపురం, చీరాల, తాడిపత్రి పురపాలక సంఘాలకు మంచినీటి వసతి దర్యాప్తు ఆలోచనలో వుంది

రాష్ట్రంలో వున్న 56 పురపాలక సంఘాలలో శుద్ధిపరచిన నీటి సప్లయి ఏర్పాట్లు వున్న పురపాలక సంఘాలు 25 పదహారు పురపాలక సంఘాల్లో నీటి వసతి సౌకర్యాల ఏర్పాట్లు జరుగుతున్నాయి పదకొండు పురపాలక సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేసినాయి

ఆంధ్ర ప్రదేశ్‌లో మోటారు బండ్ల పన్ను

హైదరాబాదు, ఏప్రిల్ 9 ఆంధ్ర రాష్ట్రంలో మోటారువాహనములపన్ను వల్ల 1955-56 లో రు 1,26,70,758 లు వసూలు అయినాయి ఇందులో ఎక్కువ మొత్తం రు21,96,518 రు-0లు కృష్ణాజిల్లానుంచి వసూలైంది గుంటూరు జిల్లా నుంచి రు 20,37,197-12-0 వసూలు అయినాయి 1954-55లో అన్ని జిల్లాలనుంచి రు 1,16,04,004-10-0 లు వసూలయింది 1955-56 లో తెలంగాణా జిల్లానుంచి రు 11,96,764 లు వసూలయింది అందులో హైదరాబాదు నగరంలో రు 6 లక్షలు, నల్గొండ జిల్లానుంచి రు 1,08,089 లు, నిజామాబాదు నుంచి రు 1,09,985 లు వసూలయింది

1955-56 లో ఆంధ్ర జిల్లాలనుంచి సర్‌చార్జి క్రింద రు 26,87,784 లు వసూలయింది తెలంగాణాలో సర్‌చార్జి లేదు

విషం కలిసిన ఆహారం తిని ఇద్దరి మృతి

హైదరాబాదు, ఏప్రిల్ 9 మెంగల్పురా అప్పల్‌గండ్ ప్రాంతాలలో విషం కలిసిన ఆహారం తిన్నందున యిద్దరు బాలురు ఒకడు రెండేళ్లవాడు, రెండవవాడు 15 యేళ్ళవాడు చనిపోయారని పోలీసులకు తెలిసింది

పాత నగరులో ఒక "కోవా" అమ్మేవాడు మామూలుగా "కోవా"ను పలువురికి విక్రయించగా ఆ పదార్థాన్ని తిన్నవారికి కొంతసేపటికి స్పృహ తప్పి పడిపోయారు వారిలో యిద్దరు మాత్రం చనిపోయారు తతిమా వారికి ఆతరువాత కొంతసేపుఅయినమీదట తెలివివచ్చింది హైదరాబాదు పురపాలకసంఘం ఆరోగ్యశాఖ సిబ్బంది ఆ "కోవా"ను వశపరచుకొని పరీక్షకై పంపారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హరిజనవాడ దగ్ధం

రు. 10 వేల ఆస్తినష్టం

కాళహస్తి, ఏప్రిల్ 6 నీర్పాకోట గ్రామంలోని హరిజనవాడ ఏప్రిల్ 8 వ తేదీ ఉదయం సంపూర్ణంగా తగులబడిపోయినది పేద హరిజనులకు ఉన్నదంతా మంట కలిసి పోయినదని గ్రామప్రజలు మధ్యాహ్నానికి మంటలు ఆర్పగలిగారు నష్టం సుమారు పదివేల రూపాయలు ఉంటుందని తెలుస్తున్నది

కాటూరు జాతీయ విస్తరణ కేంద్ర నిర్వహణాధికారి శ్రీ సి సుబ్రహ్మణ్యం, పాంఘిక విద్యా శాఖాధికారి శ్రీ ఇ గోవిందరాజులు ఆ గ్రామం దర్శించి, అగ్ని బాధితుల సహాయార్థం తక్షణమే తగు చర్యలు జరపడానికి ఏర్పాట్లు చేశారు వారికి వెంటనే సహాయం లభించగలదని చిత్తూరు జిల్లా కలెక్టరు హామీ ఇచ్చారు (స్వ వి)

పుల్లయ్యగారి పల్లెలో గ్రామనాయక శిబిరం

తిరుపతి, ఏప్రిల్ 7 సమాజసేవాశాఖ ఆధ్వర్యాన పుల్లయ్యగారి పల్లెలో గత నెల చివరి వారంలో బాలురకోసం లపాటు గ్రామనాయక శిక్షణ శిబిరం నిర్వహించారు

శిబిరాన్ని శ్రీశ్రీ అదికేశవులు నాయుడు ప్రారంభించారు వాటి సభకు జిల్లా ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ సి కేశవయ్యనాయుడు అధ్యక్షత వహించారు శ్రీయుతులు పి సుందరావారి (జిల్లాప్రణాళికా శాఖాధికారి), కె ఎస్ శంకరరావు)పాంతీయ అభివృద్ధికాఖాధికారి) ప్రసంగించారు

శిబిర నిర్వహణ కాలంలో ఆరోగ్య, వైద్య, వ్యవసాయ, పశువైద్యశాఖలు వస్తుప్రదర్శనలు ఏర్పాటు చేశాయి

మొత్తం 42మంది శిక్షణలభించింది వీరిలో 15మంది స్త్రీలు కూడా ఉన్నారు శిబిర విద్యార్థులు సమావేశంలో శ్రీ శంకరరావు మాట్లాడారు శ్రీ బి లక్ష్మణరెడ్డి వందన సమర్పణం చేశారు (స్వ వి)

త్రాగిన నేరానికి ముగ్గురి అరెస్టు

అంబాజీపేట, ఏప్రిల్ 8 స్థానిక పోలీసులు గత పాయంకాలం ముంగండ ప్రాంతంలో త్రాగిన నేరంమీద ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి, వారివద్ద రెండు సీసాల సారా వశపరచుకున్నారు.

బోనస్‌మీద వడ్డీకి బదులు నేతబట్టలు

మద్రాసు కార్పరేషన్ కార్మికులకు సరఫరా

మద్రాసు, ఏప్రిల్ 9 కార్పొరేషను కార్మికులకు బోనస్ పథకం క్రిందలభించే వడ్డీకి మారుగా చేనేత వస్త్రాలు కొనటానికి రూ 5-8-0 విలువగల చీటీలను నిన్న సాయంత్రం రిప్పన్ భవనంలో మద్రాసు ప్రధాన కార్యదర్శి శ్రీ డబ్ల్యూ ఆర్ యస్ సత్యనారాయణ కూలీలకు పంచారు ఈ సభకు మేయరు శ్రీ కే యస్ శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు

బోనస్ నిధిపథకం కార్మికుల నిమిత్తం 1946 లో మొదట ప్రారంభమైనదనీ అపుడు ప్రతికార్మికుడు ఒక రూపాయి తనవంతుగా చెల్లించాలనీ, కార్పొరేషను కూడా అంత మొత్తాన్ని చేసియిచ్చే లాగున నిర్ణయం జరిగిందనీ ఈ బాటాయిపుడూ రూ 1-8-0 వరకు పెంచి అంతపైకం కార్పొరేషను యివ్వటానికి తీర్మానించింది బోనస్ మీద వచ్చేవడ్డీని చేనేత వస్త్రాలు కొనేందుకు పైకం చీటీల రూపంలో యివ్వవచ్చునని యిటీవలి శ్రీ యం రాధాకృష్ణమీర్జ చేసిన సూచన అనుసరించి యీ చీటీలు పంచటానికి యిపుడు తలపెట్టినట్లు కమిషనరు శ్రీ డి బాలసుందరం వివరించారు

మేయర్ శ్రీ కే యస్ శ్రీనివాసన్ మాట్లాడుతూ బోనస్ పథకం క్రింద రూ 17½ లక్షల డాకా నిధి చేరిందని అందుకు పాలుకు రూ 50000 వడ్డీ గిట్టుతోందని ఆ వడ్డీ మొత్తాన్ని కార్మికులకు తమ కళ సంవత్సరాదినాడు చేనేత వస్త్రాలను కట్టుకొనేందుకు చీటీలుగా యీ పైకం చీటీలు పంచటానికి ఏర్పాటుచేయడమైనదని అన్నారు పనివారికివడ్డీని రొక్కంగాయివ్వటానికి కంటే యీవిధమైన చీటీలను పంచితే వారు చేనేతవస్త్రాలను కొనటానికి చీటీలు ఉంటుందని శ్రీ రాధాకృష్ణమీర్జ చెప్పారు దీనివల్ల పరిశ్రమకు సహాయపడే విధంగా ప్రోత్సాహం కూడా యిచ్చిన వారం అవుతామని ఆయన అన్నారు

శ్రీ సత్యనారాయణ కార్మికులకు చేనేత వస్త్రాల చీటీలను పంచుతూ యిటీవల రాష్ట్రంలో చేనేతమగ్గాల సంఖ్య చాలా ఎక్కువై పరిశ్రమ బాగా వృద్ధిలోకి వచ్చి ఉన్నదని ప్రజలు చేనేత వస్త్రాలను విరివిగా ఉపయోగిస్తూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు

డిప్యూటీ కమిషనరు శ్రీ యస్ శంకరన్ వందన సమర్పణంతో సభ ముగిసినది

ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

మద్రాసు ఏప్రిల్ 9 ఆంధ్రబ్యాంకి మద్రాసులోని ఉద్యోగులు తమ సర్వ సభ్యసంఘ తీర్మానం అనుసరించి నిన్న యీ నాళ మధ్యాహ్నం ఫలహార విరామ సమయంలో తమకోర్కెలు అధికారుల దృష్టికి తేవడానికి గాను ప్రదర్శనలు సాగించారు

కాకినాడ అంధ, బధిర పాఠశాల

హైదరాబాదు, ఏప్రిల్ 9 కాకినాడలోని అంధ, బధిర పాఠశాలలో చేనేత బోధనకు ప్రభుత్వం పెయ్యిరూపాయలు మంజూరు చేశారు అది 1954 లో ఇద్దరితో ప్రారంభమై ఇప్పుడు 45 మంది పుత్రులకు అందులో ఏడుగురు బాలికలున్నారు

పోస్టుమాస్టర్ గృహంలో దొంగతనం

జగయ్యపేట, ఏప్రిల్ 8 మునగాల పరగణా నిడిపురం గ్రామంలో బ్రాంచి పోస్టుమాస్టర్ గృహంలో గతరాత్రి దొంగలుపడి 800 రూపాయలుదొక్కం ఎత్తుకొనిపోయారు ఆ మొత్తంలో పది రూపాయల బిల్లల పోస్టాఫీసు సొమ్ము అని, తతిమ్మాది కూరికథాశాలక్షేమం ఏర్పాటు చేయడానికి వసూలు అయిన డబ్బు అని తెలుస్తున్నది

పోస్టుమాస్టరు ఈ సమాచారం పోలీసు అధికారులకు, తపాలాశాఖాధికారులకు తెలియపరచారు (స్వ వి)

వీరశైవ జంగమ మహాసభ

ఒంగోలు, ఏప్రిల్ 8 ఆరవ ఆంధ్ర రాష్ట్ర వీరశైవ జంగమమహాసభ ఈ నెల 20, 21 తేదీలలో ఇక్కడి పి వి ఆర్ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల భవనంలో జరుగుతుంది శివశ్రీ ఒంటెద్దు నాగభూషణం దేవర అధ్యక్షత వహిస్తారు ఒంగోలు సబ్‌కలెక్టరు శ్రీ జి ఆర్ నాయక్ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జి కె నాగులు దేవర ప్రకటిస్తున్నారు

'గ్రంథాల వార్తల' పత్రిక

మద్రాసు, ఏప్రిల్ 8 దక్షిణ భారతి గ్రంథ పరిశ్రమ మండలి అమ్మకాల అభివృద్ధి అధ్యక్షుడు శ్రీ టి వి కృష్ణస్వామి పైమండలి ప్రచురించి "గ్రంథాల వార్తలు" అనే మాసపత్రిక సంపాదకుడు ప్రచురణకర్తగా యీ దినం రాజధాని ప్రధాన మేజస్ట్రేటు సమక్షమునడిక్లరేషను దాఖలు చేశారు ఈ పత్రిక ఏప్రిల్ 15 వ తేదీని వెలువడుతుంది గ్రంథ అభిమానులకు వచ్చే సామాన్య వ్యాసాలే గాక ప్రతినెల ప్రచురణ ఆయ్యే గ్రంథాలు కూడా ఆమ్మే గ్రంథాల పట్టీ కూడా అందులో ఉంటుంది.

స్టేషన్ మాస్టర్ల సత్యాగ్రహం

బెజవాడ మండల ఉద్యోగుల సభలో తీర్మానం

ఒంగోలు, ఏప్రిల్ 8 బెజవాడ రైల్వే డివిజన్ లో నిన్న స్టేషన్‌మాస్టర్లు నిన్న ఇక్కడి అయ్యప్ప చెట్టి సత్రంలో శ్రీ వి వెంకటరామయ్య అధ్యక్షతన సమావేశం జరిపారు. శ్రీ ఆర్ సుబ్రహ్మణ్యం సమావేశం ప్రారంభిస్తూ, కలకత్తాలో జరుగనున్న అఖిల భారత స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ల సంఘ సర్వసభ్య సమావేశంలో సమ్మె ప్రారంభించడానికి నిర్ణయించితే సభ్యులు అందరు ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఉద్బోధించారు

శ్రీయుతులు కె వెంకటాచారి, కె వినాయకరావు, డి ఎలియా, ఎస్ నరసింహారావు, పి నాగేశ్వరరావు, మేకా సత్యనారాయణ, ఎ జాకోబ్, జనాబ్ జాఫర్ అలీ ప్రసంగిస్తూ, ఉద్యోగులు తమ కోరికలు నెరవేర్చుకొనడానికిగాను సత్యాగ్రహం సాగించవలసిన అవసరం ఏర్పడకుండా ప్రజాప్రభుత్వం చూడగలదనే విశ్వాసం వెలిబుచ్చారు అయితే సత్యాగ్రహం సాగించడం ఒక్కటే మార్గమని కలకత్తా సమావేశం అభిప్రాయపడే పక్షంలో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొనడం తమ అందరి విధి అని కూడా వారు చెప్పారు

తరువాత కలకత్తా సమావేశంలో జరిగే నిర్ణయానికి కట్టుబడి ఉండగల మని సూచిస్తూ, సమావేశంలో తీర్మానించడమైనది

శ్రీ ఎస్ ప్రకాశం వందన సమర్పణ చేశారు (స్వ వి)

"పెంచక పోతేజీతాలే వద్దు"

రేపల్లె తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

రేపల్లె, ఏప్రిల్ 6: గ్రామోద్యోగుల జీతాలు పెంచాలని ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా ప్రభుత్వం పెడచెవిని పెట్టినందుకు నిరసనగా 1367 భువనేశ్వరి నుంచీ అసలు జీతాలు తీసుకోకుండా పని చెయ్యాలని తాలూకా గ్రామోద్యోగి సంఘం 4 వ తేదీన ఇక్కడ సమావేశమై తీర్మానించింది.

సమావేశానికి శ్రీ ఆర్. రామయ్య అధ్యక్షత వహించారు

సెటిల్‌మెంటు రిజిస్టర్లలో చేయవలసిన మార్పులు ఆశాఖకు చెందిన ఉద్యోగులతో చేయించాలనీ, గ్రామ రెకార్డులు తయారు చేయటానికి గ్రామోద్యోగులకు ఆ తరువాత కొంత తీరా లం వ్యవధి ఇవ్వాలనీ సమావేశం కోరింది (స్వ వి)

ముంగండ గ్రామీణుల శ్రమదానం

ముంగండ, ఏప్రిల్ 6 పుల్లేటికుర్రు సమాజసేవా కేంద్రం యాజమాన్యాన ఇక్కడనుంచి ఇసుకపూడి వరకు శ్రమదానం చేసి 1 మైలు పొడుగున రోడ్డు నిర్మించుటకు నే కార్యక్రమానికి గ్రామస్థులు నిన్న ప్రారంభోత్సవం జరుపుకున్నారు

శ్రీయుతులు ఖండవల్లి వెంకట్రావు దీక్షితులు, పి సుబ్బారావు, ఎస్ సూర్యనారాయణ ప్రభృతులు కార్యక్రమంలో పాల్గొన్నారు

అభివృద్ధి శాఖాధికారులు ఈ పథకాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఆదర్శ వ్యవసాయ క్షేత్రాన్ని నిర్వహిస్తున్న శ్రీ ఖండవల్లి సూర్యానికి వ్యవసాయ పరికరాలను బహూకరించారు గాజులగుంట గ్రామంలోని పాఠశాల నిర్వాహకుడు పాఠశాలచుట్టు చక్కని తోట పెంచినందుకు ఆయనకు కూడా వ్యవసాయ పరికరాలు బహూకరించారు (స్వ వి)

వాల్తేరులో వికలాంగుల శరణాలయం

విశాఖపట్టణం, ఏప్రిల్ 8 శ్రీశాంతి ఆశ్రమ నిర్వహణాధికారులు వాల్తేరులో వికలాంగులు అయిన బాల బాలికల కొరకు ఒకశరణాలయం త్వరలో ప్రారంభించనున్నారు అరు, పన్నెండు సంవత్సరాల మధ్య వయసు కలిగిన పిల్లలనుమాత్రం శరణాలయంలో చేర్చుకోనడం జరుగుతుందని ఆశ్రమాధికారులు తెలియపరచుతున్నారు వివరాలకు ఆశ్రమ కార్యదర్శికి వ్రాయవచ్చు

క్షీర దినోత్సవం

అమ్మనబ్రోలు, ఏప్రిల్ 8 అమ్మనబ్రోలు పశుగణాభివృద్ధి కేంద్రంవారి యాజమాన్యాన నిన్న ఇక్కడ శ్రీరామ నవమి సందర్భంలో క్షీర దినోత్సవం జరిగినది బాల బాలికలకు పాలు పంచిపెట్టారు

సాయంకాలం దూడల ప్రదర్శనం ఏర్పాటుచేశారు. ఉత్తమమైన దూడలకు శ్రీ జి ఆంజనేయులు బహుమతులు పంచిపెట్టారు. బహుమతిప్రదాన సందర్భంలో జరిగిన సభకు శ్రీ పిళుపాటి వేంకటరాయశర్మ అధ్యక్షత వహించారు. పశువులశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ రాధాకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు

రాష్ట్ర వార్తలు

నరసారావుపేట

పట్టణ ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులు ఈ నెల 4 వ తేదీన కోరికల దినోత్సవం జరుపుకున్నారు వారు తమ కోరికలను వివరిస్తూ ఏజంటుకి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించి దానిని బ్యాంకు నిర్వహణాధ్యక్షులకు అందచేయవలసిందని మనవి చేశారు

తిరుపతి

శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలు గత నెల 29వ తేదీన ప్రారంభమై ఈ నెల 6వ తేదీన సమాప్తమయ్యాయి అనేకమంది భక్తులు ఉత్సవాలనుచూచి ఆనందించారు

రేపల్లె

కేరళ రాష్ట్రంలో తొలిసారిగా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినందుకు హర్షాన్ని వెలిబుచ్చే నిమిత్తం తాలూకా కమ్యూనిస్టుపక్షం ఆధ్వర్యాన 6 వ తేదీన బహిరంగసభ జరిగింది శ్రీ ఎం పిచ్చయ్య అధ్యక్షతన వహించారు శ్రీ కొరటాల సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు

తాడికొండ

ప్రప్రథమంగా కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటయినందుకు గ్రామ కమ్యూనిస్టుపక్షం 6 వ తేదీన ఉత్సవం జరుపుకున్నది సభకు శ్రీ వి విరయ్య అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఎస్ వి ఎల్. నరసింహం, ఎం హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు విజయలక్ష్మి బృందం "కష్టజీవులు" అనే బుర్రకథ చెప్పారు

ఏలేశ్వరం

పెద్దాపురం తాలూకా ఏలేశ్వరం లోని శ్రీ నేతి వెంకటేశ్వర్లు బోర్డు ఉన్నత పాఠశాల సారస్వత సంఘ వార్షికోత్సవం ఏప్రిల్ 6 వ తేదిని శ్రీ చిత్తులూరు వెంకటరమణారావు పంతులు అధ్యక్షతన జరిగినది శ్రీయుతులు ఆకళ్ళ సూర్యనారాయణమూర్తి, చండక అప్పారావు, ఏ చూరి సూర్యనారాయణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరస నరసింహారావు, శర్మ ప్రసంగించారు పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ నేతి వెంకటేశ్వర్లు బహుమతులు పంచిపెట్టారు. (స్వ వి)

నగరి

నగరిపట్టణం భారత సేవక సమాజ్ సభ్యులు ఏప్రిల్ 7 వ తేదీ ఉదయం స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో సమాజ్ తాలూకా కార్యదర్శి శ్రీ టి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశమై, ఈ క్రింద సూచించిన వారిని కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు శ్రీయుతులు ఎమ్ గోపాలుశెట్టి-అధ్యక్షుడు ఎమ్ శ్రీనివాసులు-కార్యదర్శి టి సి జారాయణశెట్టి-కోశాధికారి టి సి జారాయణ, డబ్లియు సుబ్రహ్మణ్యం, పి వి ఫెరుమాళ్లు, ఎస్ వి. రామకృష్ణ సభ్యులు (స్వ వి)

బుందరు

స్థానిక రోటరీక్లబ్ ఏప్రిల్ 5 వ తేదీన శ్రీ టి ఆర్ భగవత్ అధ్యక్షతన ఆంధ్ర సెంటిఫిక్ సంస్థ భవనంలో బాలబాలికల బాలోత్సవం జరిపినది. హిందూ కళాశాలాధ్యాపకులు శ్రీ వి రామచంద్రరావు క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో హిందూ కళాశాల ఉన్నత పాఠశాల, సోషల్ ఉన్నత పాఠశాల, కె హిందూ ఉన్నత పాఠశాల, పురపాలక సంఘ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు పోటీలో గెలుపొందిన వారికి శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ ఎ రాధాకృష్ణ వందన సమర్పణ చేశారు. (స్వ వి)

రాజమండ్రి

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు పార్టీ యాజమాన్యాన 'కేరళ దినోత్సవం' జరిగినది కేరళలో కమ్యూనిస్టులు ప్రభుత్వం ఏర్పరచి కలకాలం తమ ఆనందం వెలిబుచ్చే నిమిత్తం స్థానిక కమ్యూనిస్టులు ఈ ఉత్సవం జరిపారు ఆర్యాపురంలో శ్రీ శాతానేని సుబ్బారావు కలప దుకాణంలో అల్పాహార విందు ఏర్పాటుచేసి మిఠాయి పంచిపెట్టారు. (స్వ వి)

మారంపల్లి

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు పార్టీ యాజమాన్యన మారంపల్లి గ్రామంలో కేరళ దినోత్సవం జరిగినది ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ మైలవరపు రామారావు అధ్యక్షత వహించారు జిల్లా మహిళా సంఘ కార్యదర్శిని శ్రీమతి అన్నా అవనూయ, పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ సంకు అప్పారావు కేరళలో కమ్యూనిస్టులు ప్రభుత్వం ఏర్పరచడానికి తోడ్పడిన ప్రజలను అభినందిస్తూ ప్రసంగించారు (స్వ వి)

చీరాల

పట్టణ కమ్యూనిస్టు పార్టీ యాజమాన్యాన నిన్న ఇక్కడ గడియార స్తంభంవద్ద కేరళదినోత్సవ సందర్భంలో బహిరంగ సభ జరిగినది శ్రీ కొల్లా వెంకయ్య అధ

గాజాలో సమితి సైన్యం అధికారం

ఈజిప్టుకు కెనడా హెచ్చరిక

మాంట్రియల్, ఏప్రిల్ 9: సమితి సైన్యాన్ని తమ అదుపులో పెట్టుకోవాలని ఈజిప్టుకాని ఇజ్రేల్‌కాని ప్రయత్నిస్తే, ఆ సైన్యంనుంచి కెనడా తన పటాలాన్ని ఉపసంహరించు కుంటుందని కెనడా విదేశాంగమంత్రి శ్రీ పియర్సన్ హెచ్చరించారు.

సమితి సైన్యం కర్తవ్యం ఏమిటో, అది ఎప్పుడు తీరిపోతుందో నిర్ణయించే హక్కు ఆ సైన్యానికే ఉంటుందికాని ఈజిప్టుకు లేదని వారన్నారు

సమితి సైన్యాన్ని ఈజిప్టు తన అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తే సమితి ఖండించగలదన్నారు

అయితే ఇజ్రేల్ తన సరిహద్దులో మాత్రం సమితి సైన్యాన్ని ఉంచనివ్వడం అవసరం అన్నారు

ఇజ్రేల్ గాజానుంచి ఉపసంహరించే ముందు కొన్ని హామీలుకోరింది కాని సమితి అది ఇవ్వలేకపోయింది అయితే ఇజ్రేల్ ఆ హామీలు తీరగలవని భావించి తన సైన్యాలను ఉపసంహరించుకుంది. ఇప్పుడు ఆ హామీలను తీర్చవలసిన కర్తవ్యం అమెరికాపై ఉన్నదని శ్రీ పియర్సన్ అన్నారు

ముళ్లకంచె వెయ్యాలని ఖర్న్స్ సూచన

ఆక్లాండ్, ఏప్రిల్ 8 గాజా—ఇజ్రేల్ సరిహద్దులో ముళ్ళ కంచెలు కాండు కాపలాలు గాకట్టి, జనాలు మధ్యకు ఎవరు రకుండా పాతిపెట్టవలసిందని సమితిసైన్యాధిపతి జనరల్ బర్న్స్ ఇజ్రేల్‌ను అడిగారు ఈ ప్రతిపాదనను ఇజ్రేల్ సైనికాధికారులు ఆమోదించారు

గాజాపై ఇజ్రేల్ దాడి

మళ్లీదురాక్రమణ తల పెట్టిందని ఆరోపణ

కైరో, ఏప్రిల్ 9: ఈజిప్టుపైమళ్లీ దురాక్రమణ జరపాలని ఇజ్రేల్ తలపెట్టేటట్లు ఈజిప్టు సమాచార అధికారి కర్నల్ హాతిం ఆరోపించారు

మార్చి 28 తరవాత ఇప్పటికి మూడుసార్లు ఇజ్రేలీ సైనికులు సరిహద్దు అతిక్రమించి గాజాప్రాంతంపై దాడి జరిపారని శ్రీ హాతిం చెప్పారు ఇజ్రేలీ విమానాలుకూడా సరిహద్దుదాటి గాజా మీదికి మూడుసార్లు వచ్చాయట

నిన్న ఇజ్రేల్ సైనికులు దాడిచేసి గాజాపౌరుని ఒకనిని అపహరించారు

గాజానుంచి అరబ్బులు దాడులు జరుపుతున్నారని ఇటీవల ఇజ్రేల్ చేసిన ఆరోపణలు, తలపెట్టిన దురాక్రమణకు కాందిగా కనపడుతున్నదని శ్రీ హాతిం అన్నారు

అమెరికన్ నౌకలకు వాషింగ్టన్ హితవు

వాషింగ్టన్, ఏప్రిల్ 9 మాస్కోలో పెద్దనాకలరవాణా ప్రారంభమైనప్పటికీ, అమెరికన్ నౌకలు ఈ కాలువను ఉపయోగించడంలో ఇంకా విచక్షణతో వ్యవహరించడం అవసరంఅని అమెరికన్ ప్రభుత్వం హితవుచెప్పింది

బ్రిటిష్ సైనికులచే అరబ్ పరిశీలకుల హత్య

లండన్, ఏప్రిల్ 9 యెమెన్ ఏడెన్ సరిహద్దులలో పరిస్థితులను పరిశీలించడానికి అరబ్‌రాజ్య మండలి నియమించిన పరిశీలకులలో ఇద్దరు యెమెన్ జాతీయులను ఆదివారంనాడు బ్రిటిషు సైనికులు తుంపారని, కైరోలోని యెమెన్ ప్రతినిధి ప్రకటించారు

అరబ్ రాజ్యాధిపతుల సమావేశం

అమ్మాన్, ఏప్రిల్ 9 అరబ్ రాజ్యాల స్వాతంత్ర్యానికిగల ప్రమాదాలను చర్చించడానికి ఈజిప్టు, సిరియా సౌదీఅరేబియా రాజ్యాధిపతులను జోర్డాన్ ఆహ్వానించారు ఈ ఆహ్వానాన్ని వారు అంగీకరించారు సమావేశం జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు.

జోర్డాన్‌రాజు మిగతా ముగ్గురు రాజ్యాధిపతులకూ వ్రాసిన లేఖలలో, సామ్రాజ్యవాదులు సృష్టించి పోషిస్తున్న ఇజ్రేల్ అరబ్బుల స్వాతంత్ర్యానికి ముప్పుగా పరిణమించిందని హెచ్చరించారు

అరబ్‌జాతీయుల మతం, సంప్రదాయాలు, ఆదర్శాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రచారాన్ని నిరోధించడానికి అరబ్‌రాజ్యాలమధ్య సహకారం అవసరం అని రాజా హుస్సేన్ హెచ్చరించారు.

మద్రాసు, ఏప్రిల్ 10

గం "శ్రీ అళగప్ప చెట్టియార్ మరణం దేశానికి తీరనిలోటు" అని అన్నామలై విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రాజీనామా ముత్తయ్య చెట్టియార్ ఒక ప్రకటన చేశారు "విద్యారంగంలో వారిసేవ అతి ప్రశంసనీయం అన్నామలై విశ్వవిద్యాలయం వారి దానాన్ని ఎన్నటికీ మరవలేదు స్థాపించి పెద్దవి చేసిన పలుసంస్థలే" వారి వదాన్యతకు చిహ్నం అని శ్రీ ముత్తయ్య చెట్టియార్ అన్నారు.

క్రిస్టమస్ దీవుల్లో అణ్వాస్త్ర పరీక్ష

నిరసన దళానికి అనుమతి నిరాకరణ

టోక్యో, ఏప్రిల్ 8 క్రిస్టమస్ ద్వీపంపద్ద బ్రిటన్, అణ్వస్త్ర ప్రయోగాలనుజరిపే సమయంలో, యీచర్యకు నిరసనగా అక్కడికివెళ్లి జలికాపటానికి, ఒక స్వచ్ఛందసేవకుల దళాన్ని నిద్దపరచాలన్న ప్రతిపాదనను జపాన్ అణ్వాస్త్ర నిషేధసంఘం నిరాకరించింది

బాగ్దాద్‌రాజ్యాల్లో అంతర్విప్లవాలు

అణుచే బాధ్యత బ్రిటన్‌కు లేదు

లండన్, ఏప్రిల్ 8 బాగ్దాద్ సంధి దేశాలలో అంతరంగిక విప్లవాలుజరిస్తే, వాటినిఅణచడంలో అక్కడిప్రభుత్వాలకుసహాయం చెయ్యవలసిన బాధ్యతలను వాటిని బ్రిటన్ పెట్టుకోలేదని బ్రిటిష్ విదేశాంగశాఖమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ పార్లమెంటులో చెప్పారు

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

సభ్యత్వదేశాలలో జరిపే ఆలోచన

ఆట్టావా, ఏప్రిల్ 8 కామన్‌వెల్తు ప్రధానుల సమావేశాన్ని ఆయా కామన్‌వెల్తురాజ్యాల రాజధానులలోగూడా జరిపించడాన్నిగూర్చి రేపు జూన్‌లో జరిగేసమావేశంలో కామన్‌వెల్తు ప్రధానులు ఆలోచిస్తారని కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెంబేకర్ అంటున్నారు

శ్రీ లంకలో భారత ఉద్యోగి భార్య మృతి

కొలంబో, ఏప్రిల్ 9 ఇక్కడి భారత హైకమీషనర్ కార్యాలయ ఉద్యోగి భార్య శ్రీమతి రాజేంద్రపాల్ పర్లంకాలి మరణించారు.

నిన్న వంటగదిలో పనిచేస్తూ ఉన్న సమయంలో పిరి పీరుకు నిప్పు అంటుకొని మంటలు చుట్టు ముట్టివేశాయి

పీరు యీ ఉదయం ఆస్పత్రిలో మరణించారు శ్రీమతి పాల్ వయస్సు 38 సంవత్సరాలు

సింగపూరు స్వాతంత్ర్యం ఇంకా ఒప్పందం లేదు

లండన్, ఏప్రిల్ 8: సింగపూర్‌కు స్వాతంత్ర్యం ఈయాలనే విషయమై బ్రిటిష్, సింగపూర్ ప్రతినిధుల మధ్య ఇంకా ఒప్పందం కుదరలేదు ఈరోజు వీరు కాలుగంటలపాటు సమావేశం జరిపారు బ్రిటిష్ ప్రభుత్వ వలసశాఖ చెప్పిన అనేక విషయాలకు సింగపూర్ ముఖ్యమంత్రి శ్రీ లీంయూకాన్ తమకు అంగీకారం యోగ్యంకాదని తెలిపారని తెలుస్తోంది

దక్షిణ ఆల్బర్స్ విమాన ప్రచారం: 35 మందిమృతి

ఆల్బర్స్, ఏప్రిల్ 8 దక్షిణ ఆల్బీరియాలోని బిస్కాయ్‌పద్ద జరిగిన విమాన ప్రమాదంలో 35 మంది తనిపోయారని ఫ్రెంచి వైమానిక శాఖ ప్రకటించింది వీరిలో ముగురు స్త్రీలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు ఒక మైలు ఎత్తులో ఈవిమానానికి నిప్పు అంటుకున్నందువల్ల, ఈ ప్రమాదం కలిగింది

పోలీస్ స్టేషన్‌పై నాగులదాడి

ఒకనిపాయి హత్య

ఇంఫాల్, ఏప్రిల్ 8 40 మంది సాయుధులైన నాగులు మూడ్ పోలీసు స్టేషన్ పైనిన్న తెల్లవారు ఝామున దాడిచేసి, మణిపూర్ రైఫిల్స్ దళానికి చెందిన ఒక శిపాయిని కాల్చి చంపినట్లు తెలియవచ్చింది.

ఈ దాడి తెల్లవారు ఝామున 3-30కు ప్రారంభమై 5-30 దాకా సాగిందట పోలీసు స్టేషన్ సమీపంలోని ఒక గుట్టపై నుండి దిగివచ్చి యీ దాడి చేశారట దాడిలో తేలిక రకం మరఫిరంగి ఉపయోగించారని, ఒక వైపున నాగులలో ఒక జట్టు తెరపి లేకుండా కాల్పులు జరుపుతూ ఉంటే, మరోవైపున ఆడవాళ్ళజట్టు ఒకటి రుకాణాలు, హోటళ్ళదాడి చేసిందని తెలిసింది మూడ్ ఆస్పత్రిపై కూడా దాడిచేసి, మందులు, శస్త్రచికిత్స ఉపకరణాలు ఎత్తుకొని పోయారు

దోపిడీ అయిన ఆస్తి విలువ 20వేలు ఉంటుందని, కొంత సమయం కూడా పోయిందని, మూడ్ పోలీసుస్టేషన్ అవరణలో 150 భారీ తోటాలు దొరకాయని ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు నాగులపై మణిపూర్ రైఫిల్స్ దళం, గట్టి దెబ్బతీసిందని ఆయన అన్నారు.

మణిపూరు డిప్యూటి కమిషనర్, ఇన్‌స్పెక్టరు జనరల్ ఎస్ పి భూయ్, నిన్న వెళ్ళి స్వయంగా దాడి విషయం విచారించారు

ఇంఫాల్ నుంచి మూడ్‌కు అస్సాం రైఫిల్స్ దళాన్ని పంపారు.

శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

వర్ధంతి: చైత్ర శుద్ధ ద్వాదశి గురువారం 11-4-57

బ్రిటన్‌లో పన్నుల తగ్గింపు

ఎగుమతులు పెంచాలని ప్రయత్నం

లండన్, ఏప్రిల్ 9: బ్రిటిష్ బడ్జెట్‌ను ఇవాళ కామన్సు సభలో ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ పీటర్ థార్నీ క్రాఫ్ట్ ప్రజలకు, ముఖ్యంగా, మధ్యతరగతి కుటుంబాల వారికి పన్నుల తగ్గింపులు సుమారు 10 కోట్ల పౌండ్ల మేరకు ప్రకటించారు.

స్థూలంగా పన్నుల ఆదాయంలో మాత్రం మార్పు చెయ్యలేదని ఆర్థిక మంత్రి చెప్పారు.

సాటకొలు, శ్రీడా వినోదాలపై విధించే సుంకాన్ని రద్దుపరిచి, సినిమాలపై పన్నులు తగ్గించారు. కారు నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి పెట్రుబడి ఖర్చులపై పన్ను సగం తగ్గించారు.

సూయజ్ లో యుద్ధంవల్ల పెట్రోల్ రేషనింగు ప్రవేశపెట్టినప్పుడు గాలన్ పెట్రోల్ కనీస్థింగు చొప్పున విధించిన అదనపు పన్నును రద్దు పరిచారు.

వ్యాపార సంస్థలు పన్నుల భారానికి తట్టుకోలేక ప్రధాన కార్యస్థానాలను విదేశాలకు తరలించకుండా నివారించడానికిగాను, బ్రిటిష్ సంస్థలు విదేశాలలో సాగించే వ్యాపారంపై లాభాల పన్ను రాబడిపన్ను కూడా రద్దుపరిచారు. కాని ఈ రద్దు వ్యాపారాలకు వర్తించదు.

మధ్యతరగతివారు భరిస్తున్న కొన్ని గోలు పన్నులు అనేక వస్తువులపై తగ్గించారు.

1957-58 లో జాదాపు 450 కోట్ల పౌండ్ల వ్యయాల అంచనాలలో 142 కోట్లు (మూడోవంతు పైగా) యుద్ధ సామగ్రి వగైరా దేశరక్షణ కార్యక్రమాలకు కేటాయించారు.

1955, 1956 సంవత్సరాల మధ్య బ్రిటన్‌లో వస్తూత్పత్తి ప్రస్తుత ద్రవ్య మానంలో 120 కోట్లు పెరిగినప్పటికీ, దాని అసలు విలువ 24 కోట్ల పౌండ్లే.

అందువల్ల ఆర్థికాభివృద్ధికి తగినంతగా తిరిగి పెట్టుబడి పెట్టలేక పోతున్నారు. దీనివల్ల దేశంలో వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగడం ప్రమాదకరం అని ఆర్థికమంత్రి అన్నారు.

విదేశాలతో బ్రిటన్ వ్యాపారం వృద్ధి అవుతున్నప్పటికీ పోటీ కూడా తీవ్రంగా ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థలో లోపం ఏమీలేదన్నారు. ఇంకా బ్రిటన్ ఎగుమతి వ్యాపారం, దేశంలో చిల్లర వ్యాపారం, పరిశ్రమలలో పెట్టుబడి పెరుగుతాయని ఆర్థికమంత్రి ఆశిస్తున్నారట.

ఇటీవల ఉపఎన్నికలలో కన్సర్వేటివ్ పక్షంవట్ల కనపడుతున్న ప్రతికూలభావం, కార్మికులలో యజమానులు కార్మికులమధ్య కలహాలు, ఈజిప్టుయుద్ధం ఫలితంగా సంభవించిన ఆర్థిక సమస్యలవల్ల, ఇవాళ ఆర్థికమంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సమయంలో పార్లమెంటులో వాతావరణం కొంత విషమంగా ఉన్నట్లు కనబడింది.

ఖైదీలను ప్రకాశం విడుదల చేయలేదా

రాష్ట్రప్రభుత్వానికి హక్కు ఉందని కేరళమంత్రి

తిరువేంద్రం, ఏప్రిల్ 9: శిక్షలను రద్దుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నదని కేరళ ప్రభుత్వ న్యాయశాఖ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణన్ మంత్రివర్గ సభ్యులతో తెలిపారు. రాజ్యాంగం 161 వ నిబంధన ప్రకారం గవర్నరుకు ఇలాంటి అధికారం ఉందనీ, మంత్రివర్గ సలహాపైనే గవర్నరు వ్యవహరించవలసి ఉన్నదనీ అన్నారు. ఈ విషయంలో గవర్నరు, మంత్రులు విభిన్నాభిప్రాయంతో ఉన్నారన్న దానికి ఆధారం లేదన్నారు. శిక్షస్మృతి 401, 402 నిబంధనల ప్రకారం మూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఇలాంటి అధికారం ఉందన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం రాష్ట్రంలోని ఖైదీల సందర్శిని విడుదల చేశారనీ, తాము పూర్తిగా శ్రీ ప్రకాశం మాదిరిగా కూడా వ్యవహరించవలేదనీ అన్నారు. ఒకసారికన్నా అధికశిక్షలు చేసిన వారినీ, విచారణలో ఉన్నవారినీ తాము విడుదల చేయలేదని తెలిపారు. ఇలా విడుదల చేయడం ప్రధానంగా కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడినందుకు కాదనీ నూతన కేరళలో ప్రప్రథమ ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పడినందుకనీ అన్నారు.

కేంద్రంతో భేదించే హక్కు ఉందని నంబూద్రిపాద్

కేంద్ర ప్రభుత్వానికి విశ్వాసంగా ఉంటామంటే అర్థం కాంగ్రెసుకు విశ్వాసంగా ఉండడంకాదనీ, కేంద్రంతో కూడా భేదించేహక్కు తమకు ఉందనీ, రాజ్యాంగ నిబంధనలకు కేంద్రమే సరిగా అర్థంచెప్పిందని భావించరాదనీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. 1937 లో బ్రిటిష్ ప్రభుత్వానికీ, రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలకూ అభిప్రాయ భేదం వచ్చినప్పుడు రాష్ట్రాలవాదాన్నే మన్నించాలని గాంధీజీ చెప్పారనీ, ఇప్పుడుకూడా ఇలా వ్యవహరించడమే సంచిదనీ అన్నారు.

మంత్రులను ఉత్సవాలకు పిల్వవద్దని పార్టీ విజ్ఞప్తి

బహిరంగసభలలోను, ఉత్సవాలలోను మంత్రులు పాల్గొంటేపరిపాలన కుంటుపడిపోతుందనీ, అందువల్ల మంత్రులను ఉత్సవాలకు కనీసం మూడు నెలలవరకైనా ఆహ్వానించవద్దనీ కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుసంఘం కార్యదర్శి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళకు మద్రాసు మార్గదర్శి

కార్మిక సంఘాల సుస్థిరత విషయంలో మద్రాసు రాష్ట్రంలో అనుసరిస్తూ ఉన్న మాదిరి కానిదాన్నే కేరళ అని కేరళ ప్రభుత్వం తలపెట్టింది. కార్మికుల అత్యధికులు ఉంటే సంఘాలనే ప్రభుత్వం గుర్తిస్తుందనీ, వారే అల్ప సంఖ్యాకులు ఉంటే సంఘాలను రద్దు చేయరనీ కార్మికశాఖామంత్రి శ్రీధరన్ తెలిపారు. ఈ కానూనాన్ని శాసనసభలో (ప్రవేశపెట్టేముందు రైతాంగసూచనలన్ని జరుపుతామన్నారు. సివిల్ ఉద్యోగులు ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసికోవచ్చునని, పోలీసుల విషయంలో ఏమీ నిశ్చయించ కోదనీ ఆయన అన్నారు.

రాష్ట్రంలోని రవాణా విషయాలన్నిటినీ కేంద్ర మోటార్ వాహన శాఖ ఆధ్వర్యంలో ఉంచాలని ప్రభుత్వం నిశ్చయించిందని మాత్రం ఆయన తెలిపారు. దీని ప్రకారం ఈ శాఖకు రెండు అనుబంధశాఖలు ఉంటాయి జాతీయం చేసిన బస్సులను ఒకటీ, వ్యాపార బస్సు సర్వీసులను మరొకటీ పరిశీలిస్తాయి. ఈ శాఖ ఏర్పాటువల్ల ప్రస్తుత రోడ్ ట్రాఫిక్ బోర్డులరద్దు జరుగుతాయి. వచ్చేమార్చి నెలాఖరులోగా మరికొన్ని మార్గాలను జాతీయం చేయాలని ప్రభుత్వం తలపెట్టిందన్నారు తిరువేంద్రం నుండి కాలికట్‌కు ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఒక పక్షం రోజులలో ఏర్పాటు చేస్తామన్నారు.

పురపాలక సంఘాలకు అధిక అధికారాల నిచ్చే శాసనాన్ని జూన్‌లోజరిగే శాసనసభ బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించవచ్చునని మూడా ఆయన తెలిపారు.

పూర్తిఅధికారం వస్తేకాని నిజస్వరూపం తెలియదు

లండన్, ఏప్రిల్ 9: కేరళ, ఇండోనీషియా దేశాలలోని కమ్యూనిస్టులు తటస్థ విధానాన్ని సమర్థిస్తూ, తిమిమీద ఎలాంటినింబా లేకుండా చేసికోనేందుకు గాను చాలా బుద్ధిమంతులుగానే వ్యవహరిస్తున్నారనీ, కాని వీరి నిజస్వరూపం పూర్తిఅధికారం వస్తేకాని తెలియదనీ 'టైమ్స్' పత్రిక సంపాదకీయం వ్రాసింది. దక్షిణ భారతదేశంలో రాజ్యాంగబద్ధమైన కమ్యూనిజం అవతరిస్తోంది. కేరళరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అప్పుడుకొన్ని విభిన్నప్రకటనలు చేశారు. విదేశీయుల చేతులలోని తోటలనుజాతీయం చేయడం విధానమంటూ, సమంజసమైన రీతిని అమెరికా పెట్టుబడిని కూడా అంగీకరిస్తామన్నారు. ఢిల్లీలోని ప్రణాళికా సంఘంతో అనుసంధానంగా వ్యవహరించేందుకే ఈయన ఇలా చెప్పారు భారత దేశంలోని కమ్యూనిస్టులను ఇండోనీషియా కమ్యూనిస్టులతో పోలుస్తూ అధ్యక్షుడు సుకర్నో ప్రకటించిన నిపుణుల మంత్రివర్గంలో కమ్యూనిస్టులు లేకపోయినా నూతన మిశ్రమ మంత్రి వర్గంలో తమ ప్రతినిధ్యం వచ్చేఆశ ఉంది. అందుచేత అటు కేరళలోనూ, ఇటు ఇండోనీషియాలోను రాజ్యాంగబద్ధ కమ్యూనిజానికి నిజమైన పరీక్ష కాదు. ఈరెండుచోట్లా కమ్యూనిస్టులుబుద్ధిమంతులుగా వ్యవహరిస్తున్నట్లు కనబడుతున్నారే కాని, ఒక్కవిషయం మాత్రం నిజం. ఎప్పటికైనా కమ్యూనిజం పూర్తి అధికారం లోనికివస్తే, సమర్థమైన ప్రతిపక్షానికి గాని, మరోకపక్షం అధికారంలోనికి రావడానికి గాని అవకాశమే లేదు ఈ విషయం మంగళూరులో స్పష్టమైంది.

భారతదేశంలోగాని, ఇండోనీషియాలోగాని కమ్యూనిస్టులు ఎలా వ్యవహరించినా, ఈ దేశాలలోని ప్రజలు ఒక్క విషయాన్ని మాత్రం జ్ఞాపకం ఉంచుకోవాలి. రాజ్యాంగ బద్ధంగానే కానీయండి, మరో విధంగానే కానీయండి,-ఒక్కసారిగాని కమ్యూనిస్టులు అధికారంలోనికి వచ్చారా, ఇక మరో పక్షం అధికారంలోనికి వస్తుందనే మాట కల్ల అని ఈ పత్రిక హెచ్చరించింది.

మద్రాసు, ఏప్రిల్ 10:

దేవాలయ పుష్కరిణుల నిర్వహణ గూర్చి ధర్మాదాయాలశాఖమినహర్ మూడు సలను పరిశీలించినమీదట ప్రభుత్వం దేవాలయాల చెరువులను ఆడపాడపుత్రం చేస్తూవుండాలని కార్పొరేషన్ కమిషనరుకు వుత్తర్వులిచ్చారు ఈ చెరువులను కార్పొరేషనుకు కౌలుకు ఇవ్వాలని కూడ ధర్మాదాయాల శాఖమినహరు సూచనలలో ఒకటి

ఇండోనీషియాలో "పంచకర్జ ప్రభుత్వం"

డా॥ సుకర్నో వివరణ

జకార్తా, ఏప్రిల్ 9: ఇండోనీషియాలో అధ్యక్షుడు శ్రీ సుకర్నో స్వయంగా నిర్మించిన "పంచకర్జ" మంత్రివర్గం ఇవాళ అధికార ప్రమాణం స్వీకరించింది

పంచకర్జ అంటే అయిదు కార్యాలు అని అర్థం ముఖ్యంగా అయిదు కార్యాలను అమలు జరపడానికి ఈమంత్రి వర్గాన్ని నిర్మించినట్లు శ్రీ సుకర్నో ప్రకటించారు.

రాజకీయాలు, పార్లమెంటులో బలాలతో ప్రమేయం లేకుండా "నిపుణులతో" ఏర్పాటుచేసిన ఈమంత్రివర్గం, దేశంలో అసాధారణ పరిస్థితి ఉన్నంతకాలం అధికారంలో ఉంటుంది అసాధారణ పరిస్థితి ఏర్పడినట్లు శ్రీ సుకర్నో గిందటి మాసం ప్రకటన చేశారు

మంత్రివర్గం నిర్వర్తించవలసిన అయిదు కార్యాలను శ్రీ సుకర్నో వివరించారు అవి 1 జాతీయ మండలి నిర్మాణం 2 ఇండోనీషియా రివల్లిక్‌లో తిరిగి యథాప్రకారం శాంతిభద్రతలు, బర్మా తెలుగువారు, 3 హాలండ్‌తో 1949 లో చేసుకున్న ఒడంబడికలో రద్దు కాగా మిగిలిన అంశాలను రద్దు పరచడం, 4 పశ్చిమ ఇరియన్ (న్యూగినీ విముక్తికి పోరాటం కొనసాగించడం)

ఇండోనీషియాలో సైనిక సమస్యను, జావాపట్ల ఇతర కాష్టాలలో ఏర్పడిన అసంతృప్తిని పరిష్కరించడం తమ ప్రధాన కర్తవ్యాలని నూతన ప్రధాన మంత్రి డా॥ డ్యువాంతా కార్తసిద్య అన్నారు

నూతన మంత్రివర్గం రేపటినుంచి అధికారం స్వీకరిస్తుంది మంత్రివర్గంలో చేరడానికి సమ్మతించినందుకు మహమ్మద్ నూర్‌ను మసుమీ కార్యవర్గం ఇవాళ తమ పక్షంనుంచి వెళ్ళగొట్టింది.

అమెరికా రాయబారి శ్రీ బంకర్

మద్రాసుకు రాక మేయరు ప్రభృతుల స్వాగతం

మద్రాసు, ఏప్రిల్ 9 భారతదేశంలో అమెరికా రాయబారి శ్రీ ఎల్స్వర్త్ బంకర్ సభీపమేతంగా ఇవ్వాళ మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు వీరు నగరంలో మూడు రోజులుంటారు రాయబారిగ పదవి స్వీకరించిన తరువాత శ్రీ బంకర్ దక్షిణాదికి రావటం ఇదే ప్రథమం

"మీరు గొప్ప చరిత్ర సంస్కృతి గలవారని" నాకు ఇంతకుపూర్వమే తెలుసునని శ్రీ బంకర్ పత్రికా ప్రతినిధులతో అన్నారు

"మీరు అనేక భాషలు కార్యాలు చేస్తున్నారు. వాటిని తెలుసుకోవాలనే నా కుతూహలం" అన్నారు శ్రీ బంకర్

మరో ప్రశ్నకు బుధవారం సాయంత్రం రాజాజీహాల్లో "భారత అమెరికాల మధ్య ఆర్థిక సహకారం" గూర్చి మాట్లాడతానని చెప్పారు

కేరళ రాష్ట్రానికి వెడతారా అనగా "ఈసారి కాదు ఇక్కడ రెండు రోజులు వుండి శుక్రవారం ఉదయం హైదరాబాదు వెడతాను ఆ రాత్రికి ఢిల్లీ చేరుతాను" అని తెలియ చేశారు

విమానాశ్రయం వద్ద బంకర్ దంపతులకు మేయరు శ్రీ కె ఎస్ శ్రీనివాసన్ స్వాగత మిచ్చారు. స్వాగతం ఇచ్చిన వారిలో ప్రభుత్వ ఉపకార్యదర్శి శ్రీ టి ఎన్ లక్ష్మీనారాయణన్, చంగల్పట్టుజిల్లా కలెక్టరు శ్రీ ఎం వెంకటేశన్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం ఎ ముత్తు, శ్రీ ఎస్ అనంతరామకృష్ణన్ మద్రాసులో అమెరికా ప్రతినిధి హెన్రీ పి రామ్సే శ్రీమతి రామ్సే, అమెరికా సమాచార శాఖ ప్రజా సంబంధ ఉద్యోగి శ్రీ కె బిగ్గిన్సు వున్నారు

ఇవ్వాళ రాత్రి అమెరికా రాయబారి గౌరవార్థం మద్రాసులోని అమెరికా కాన్సుల్ జనరల్ శ్రీ రామ్సే సన్మాన విందు చేశారు పత్రికా సంపాదకులు, ప్రముఖ వర్తకులు, ఉన్నతోద్యోగులు విందుకు వచ్చారు.

మద్రాసు, ఏప్రిల్ 10:

గాని, మరోకపక్షం అధికారంలోనికి రావడానికి గాని అవకాశమే లేదు ఈ విషయం మంగళూరులో స్పష్టమైంది.

భారతదేశంలోగాని, ఇండోనీషియాలోగాని కమ్యూనిస్టులు ఎలా వ్యవహరించినా, ఈ దేశాలలోని ప్రజలు ఒక్క విషయాన్ని మాత్రం జ్ఞాపకం ఉంచుకోవాలి. రాజ్యాంగ బద్ధంగానే కానీయండి, మరో విధంగానే కానీయండి,-ఒక్కసారిగాని కమ్యూనిస్టులు అధికారంలోనికి వచ్చారా, ఇక మరో పక్షం అధికారంలోనికి వస్తుందనే మాట కల్ల అని ఈ పత్రిక హెచ్చరించింది.

ఇరాక్ ఖందిపోట్లు! పాక్ పోలీసుల వశం

కరాచి, ఏప్రిల్ 9: ఇరాక్‌నుండి గ్వాదూర్ సరిహద్దులను దాటి పాకిస్తాన్‌లో ప్రవేశించబోయిన 28 ఇరాక్ ఖందిపోట్లు దొంగలను పాకిస్తాన్ పోలీసులు పట్టుకొన్నారని అధికారులు ప్రకటించారు. గత వారం ఇరాక్‌లోని అమెరికా ఉద్యోగి భార్య శ్రీమతి అనిటా కాలోలను హత్య చేసిన అత్యాడిజా మూడా ఉన్నాడట. పోలీసులతో జరిగిన ఘర్షణలో ముగ్గురికి దెబ్బలు తగిలాయి.



HBT 1A X28 TL రెక్కోనా పై కాగితపు మూలలను ఇప్పుడువల్ల తప్పక చదవండి

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు, ఈ క్రింది పనులకు సీలుచేసిన టెండర్ నోటీసులు, 22-4-57 తేదీన మ॥ 12 గం॥ లకు దాటకుండా దాఖలు చేయగోరుతున్నారు.

వరుస నెం	పని పేరు.	బయానా మొత్తం
1.	చెల్లంకొండ రైల్వే స్టేషన్ సందలి రైలుపైన మురియాయార్డులోని డిపో వరకు బల్లు రైలుపైనుంచును, పొరాతి (గట్ట) కంకరపోసుచేసి చేర్చుటకున్ను, రైల్వే కంకర ఇండియాబెక్కుంచి రవాణా చేయుటకున్ను - 8 అడుగుల భుజ. అడుగులు పని సుమారు విలువ రు 45,900/-	రు. 2,295/-
2.	మూర్లర్ల రైల్వే స్టేషన్‌లోని రైలు పైనుంచున్ను, డిపోకు బల్లు పైనుంచునును, 1½" రాతి (గట్ట) కంకర పోసుచేసి, రైల్వే కంకర ఇండియాక్కుంచి, రవాణా చేయుటకు—కంకర పరిమాణం 1½ అడుగుల భుజ అడుగులు పని సుమారు విలువ రు 36,600/-	రు. 1,830/-
3.	రాజమండ్రి - 3 వ తరగతి రైల్వే రహదారి పిఠాపురం స్టేషన్ - ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు వసతిగృహం నిర్మించుటకు పని సుమారు విలువ రు 17,882/-	రు. 867/-

టెండరు ఫారములు 18-4-1957 మ॥ 3 గం॥ల వరకు అమ్మబడును.

చీఫ్ క్యాషియరు రక్షణరైల్వే, మద్రాసు వారు, బయానా మొత్తము తీసికొనుటకు అధికారి లేదు } 20-4-1957 మ॥ 12 గం॥ లు

టెండరు ఫారం ఖరీదు రు. 10/-

ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు, (వర్క్స్ బ్రాంచి), విజయవాడ వారి ఆఫీసునుండి పొందవలెను

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే గుంతకల్లు, వారు క్రింది పనులను 1957 యేప్రిల్ 20 వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గం॥లకు మించకుండా సీలు చేసిన పర్సంటేజ్ షెడ్యూలు టెండర్లు దాఖలు చేయగోరుతున్నారు.

వరుస నెం	డివిజన్	పని పేరు	కంట్రాక్టు సుమారు విలువ	బయానా మొత్తం.
1.	గుంతకల్లు	గుంతకల్లు-మరోకకల్వుగల సూచ్యు షెడ్ వసతి అదనముగా యేర్పరచుటకు	రు. 24,510/-	రు. 1,230/-

2 టెండర్లు నిర్ణయించిన ఫారములో, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి) దక్షిణరైల్వే, గుంతకల్లు, వారి ఆఫీసునుండి తీసికోవలెను. ఫారము ఖరీదు క్రింద రు 10/-లు చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు, లేక మైసూరులో నున్న డివి

గంటల పంచాంగం

శ్రీశోభనకృత్ సం॥ చైత్ర శు॥ ద్వాదశి
క్రీ॥ 1957 సం॥ ఏప్రిల్ 11 గురువారం
సు॥ ద్వాదశి రా 2-30 తుది 11-29
వర్జ్యం 18-44 ల 20-11 కు
సు॥ త్రయోదశి ఏప్రిల్ 12 శుక్రవారం
సు॥ త్రయోదశి 28-15 పూ శ 9-12
వర్జ్యం 18-44 ల 17-11 కు

ఆంధ్రపత్రిక

ఒకరే తుది మొదలింకెవరి
కనరాక తుదిమరియు తన మనంబున కగు దా
దాదులకు నమిపేయుదునిని
పరాయణము పరమపరమ్మ పతమంత్రోపదేశ
(మహాభారతము)

శ్రీశోభనకృత్ సం॥ చైత్ర శు॥ ద్వాదశి
గురు వా ర ం

సంస్మరణ

దేశోద్ధారకుని 19 వ వర్ధంతి నేడు. 1938 వ సంవత్సరము మొదలు ప్రతి సంవత్సరము చైత్రశుద్ధ ద్వాదశినాడు పంతులుగారిని సంస్మరించడం ఒక పవిత్రధర్మమైనది. ఆంధ్ర మహాజనులందరితోచేరి నాడు ఆ కళాప్రపూర్ణునికి భక్తి పురస్సరముగ, అంజలి అర్పించుట సంప్రదాయమైనది వారిని ధ్యానించుచు వారు అర్ధ శతాబ్దము క్రితము ఏర్పరచిన మార్గమున ముందడుగు వేయుట నిత్యవిధియైనది.

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రి మేర్పడవలెనని, దేశరాజకీయ రంగమున ఆంధ్ర వ్యక్తిత్వము ప్రస్ఫుటం కావలెనని నాగేశ్వర రావు పంతులుగారు ఈ శతాబ్దారంభమున ఆశించిరి ఆంధ్ర భాషాభివృద్ధికి, సాహిత్య విశాసానికి ఆంధ్రుల ప్రాచీనప్రాభవ సముద్ధరణకు దోహదం చేయగల విశ్వకళావరిమత్తు ఏర్పడాలని 1910 వ సంవత్సరములో వాంఛించారు. ప్రముఖులు పూనుకుని విరాళాలు సేకరించి ఒక విద్యా పరిమత్తును ఏర్పరచాలని మున్ముందు ఏర్పడ వలసిన విశ్వకళా పరిమత్తుకు ఇది ప్రాతిపదిక కాగలదని సూచించారు. భావివిషయమై ప్రత్యేక కృషి పరిశోధన అవసరమని, ఆ పరిశోధన ఈవిద్యా పరిమత్తు పరంగా జరగ గలదని భావించారు.

ప్రత్యేకాంధ్ర విశ్వకళా పరిమత్తు అవతరణను వారు మూడాచారు పంతులుగారి ప్రధానాశయాల్లో ఒకటి వారు జీవించి యుండగానే ఫలించినది ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ప్రాతిపదికగా ఆంధ్ర ప్రాంతానికి ప్రత్యేక కాంగ్రెస్ సంఘము ఏర్పాటైనది భాషాప్రయుక్తంగా భారతీయ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెస్ ఆమోదించినది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగలదనే సంపూర్ణవిశ్వాసం 1938 వ సంవత్సరంలోనే వారికి కలిగింది ఆంధ్రులు వారెక్కడున్నను, వారి రాజకీయ విశ్వాసాలు ఏవి అయినప్పటికిని పంతులుగారికి అత్యంతసన్నిహితులు, పంతులుగారున్నూ ఈ "స్వజనము" విషయంలో ప్రత్యేక శ్రద్ధాసక్తులు కలిగివుండేవారు భారత జాతిని గాంధిజీ అవగాహనచేసుకున్నట్లే పంతులుగారు ఆంధ్రుల అభిమతాన్ని, ఆశయాలను బాగుగా అర్థశతాబ్దముక్రిందటే గ్రహించారు ఆ అభిమతాన్ని ఆశయాలను వారి లేఖనిలో ప్రతిబింబింపచేశారు. వాణిలో ప్రతిధ్వనింపచేశారు.

ఆంధ్రులు ఆ రాజకీయార్థిక, సాంఘిక, వైజ్ఞానిక అభివృద్ధికి కృషిచేయడమే వారికి జీవిత లక్ష్యమైనది నాలుగు దశాబ్దముల క్రితమే ఆంధ్రులో పరిశ్రమల స్థాపనకుగల అవకాశాలను పరిశీలించారు వ్యాపార విస్తరణకు రేవుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం ముఖ్యమని ఆ విషయాలను సాకల్యముగ చర్చించారు. ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రి రాజధానుల సమస్యనుకూడా వారు ముప్పయి సంవత్సరాలకు ముందే విచారించారు సంఘర్షణలను, విద్వేషాలను సహింపలేని స్వభావము. వారు జీవితాంతము ఆంధ్రు లందరికి కేంద్రముగనుండి సమన్వయ శక్తిగ విరాజిల్లిరి ఆంధ్రుల దృక్కులకు లక్ష్యమై, వాటిని లీనంచేసుకొని తిరిగి ఆ సమష్టి కాంతిని ప్రసారం చేస్తూ వచ్చారు. కనుకనే వారు ఆంధ్రుల కేగాక, మానవాళికే మార్గదర్శకులైనారు. ఆ మార్గాన్ని అనుసరించుటకు అనుసరించి పురోగమించుటకు ఈ వర్ధంతి పెలుగు అగుచున్నది.

ఉత్తరప్రదేశ్‌లో కొత్తరకం మంత్రులు

లక్నో, ఏప్రి 10 ఉత్తర ప్రదేశ్‌లో నూతన మంత్రివర్గం రాజభవనం దర్బారుహాల్లో ప్రమాణస్వీకరించింది గవర్నరు శ్రీ మున్షీ మంత్రులచేత ప్రమాణ స్వీకరణ చేయించారు మంత్రివర్గంలో ఇద్దరు తప్ప మిగిలిన వారందరు పాతవారే నూతన మంత్రివర్గంలో లేని వారల్లా ఎన్నికలలో ఓడిపోయిన శ్రీ సి. బి. గుప్త, కాంగ్రెసు అధ్యక్షత్వం ఇవ్వని శ్రీ శూర్ గోవింద్ సింగ్

శ్రీ సంపూర్ణానంద్ ముఖ్య మంత్రిగా ఏర్పడిన నూతన మంత్రుల పేర్లనూ మంత్రి వర్గంలో సభ్యత్వం ఉండని నలుగురు మంత్రులు, ఏడుగురు ఉపమంత్రుల పేర్లనూ రాజభవనం నుంచి ప్రకటించారు అంతకుముందు డాక్టరు సంపూర్ణానంద్ గవర్నరు శ్రీ కె యం. మున్షీని సంప్రదించి వారి ఆమోదం నిమిత్తం మంత్రుల పేర్లను సమర్పించారు.

మంత్రివర్గంసభ్యత్వంలేని మంత్రులు నల్గురిని, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసి, నియమింపబడిన తూపారి మంత్రివర్గ నిర్మాణంలోని విశేషం. ఈనలుగురు పాతమంత్రివర్గంలో ఉపమంత్రులుగా వుండే వారు కాంగ్రెసుపక్ష సభ్యురాలిని ఉపమంత్రిగా నియమించటం కూడా ఇదే మొదటి పారి శ్రీమతి ప్రకాశవతి మూడ్ కార్మిక, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ జాగలేశ్వర్ ఉపమంత్రిగా వుంటారు

రాజ్ భవన్ ప్రకటనను సరించి నూతన మంత్రులు, వారి విధులు ఇలా వున్నాయి. డాక్టర్ సంపూర్ణానంద్ ముఖ్యమంత్రి - సాధారణ పరిపాలన, ప్రణాళిక, సాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం అర్థికం, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, హుకుంసింగ్ : వ్యవసాయం అడవులు, ఆరోగ్యం గిరిధారీలాల్ నిర్మాణశాఖ చరణ్ సింగ్ రెవిన్యూ అలీజహీర్ : న్యాయశాఖ, ఆహారం, సివిల్ సప్లయిలు సహకారం, శాసన సభ, గృహనిర్మాణం కమలాపతి త్రిపాఠి అంతరంగిక వ్యవహారాలు, విద్య, సహకారం, సి చి త్రనారాయణ్ కర్మ స్థానిక స్వపరిపాలన ఆచార్య నాగేశ్వర్ కార్మికులు, సాంఘిక సంక్షేమం

మంత్రివర్గసభ్యత్వంలేని మంత్రులు శ్రీ మంగళ్ ప్రసాద్ : శాసనసభా వ్యవహారాలు, హరిజన సంక్షేమం

శ్రీ జాఫర్ హుసేన్ సాంఘిక భద్రత శ్రీ రంజూరి : నీటిపారుదల డాక్టరు సీతారాం సాంపులు, రిజిస్ట్రేషన్, అబ్కారీ, రవాణా

ఉపమంత్రులు (1) జగన్నాథ్ సింగ్ నేగి (2) లక్ష్మీరమణ ఆచార్య (3) రాజ్ జఫ్రీ (4) కైలాస్ ప్రకాశ్ (5) పరమానంద్ సింగ్ (6) డాక్టర్ జవహర్ లాల్ రోహతీ (7) శ్రీమతి ప్రకాశవతి మూడ్

స్వతంత్రుల పార్టీ

నూతనముగా ఎన్నికయిన శ్రీ ఎన్ బి పలివాల్ నాయకత్వమున "ఇండిపెండెంటు ప్రోగ్రెసివ్ పార్లమెంటరీ పార్టీ"గ ఏర్పడ్డారు

ప్రమాణ స్వీకరణ పూర్తికాగానే గవర్నరు శ్రీ మున్షీ ముఖ్యమంత్రిని, మంత్రులను, ఉపమంత్రులను అభినందించారు

"మూడేళ్ళ క్రితం ఈ పదవిని స్వీకరించవలసిందని కోరిభాగ్యం నాకు లభించింది ఈ స్వల్పకాలంలో నేను చాతుర్యం, శాయశక్త్యం, విజ్ఞానం రాష్ట్రి శ్రేయస్సుకు ఎంతో ఉపకరించాయి ఉత్తర ప్రదేశ్‌కు సౌభాగ్యవంతంచేయటానికి మాకు మరల అవకాశం లభించటం నాకెంతో సంతోషంగా వుంది" అని శ్రీ మున్షీ చెప్పారు

కుటీర పరిశ్రమల పునరుద్ధరణ

శ్రీ ఓగిరాల వెంకటసుబ్బారావు

భారతదేశం వ్యవసాయానికి ఎలాగో గృహ పరిశ్రమలకు అలాగే ఒకప్పుడు పుట్టినిల్లుగా వుండేది భారతీయ సామాజిక విధానం అంతా ఇంచుమించు పరిశ్రమల పైననే ఆధారపడి వుండేది కూడా కాలక్రమేణ, ఆ కట్టుబాట్లన్నీ తలక్రిందులై మన పారిశ్రామిక జీవితం కొనప్రాణంతో విలవిలవుంది

గ్రామజీవితం స్వయం పోషకంగా ఉండడానికి ఒక వంక వ్యవసాయం, పశుపోషణ, పాడిపృద్ధి పొందుతూంటే నిత్య జీవితావసరము లయిన పాతర సామగ్రి, కొయ్యసామగ్రి, వ్యవసాయ పనిముట్లు చేరొక ప్రక్కన తయారయ్యేవి అందరుండాలకు, ముద్దుముద్దుగల పర్కపాపు బుంటాయి ఇదిపైన చెప్పినవాటన్న కొంచెం పెద్దవి వీటిలో ఒక్కొక్కటి జయ్యేనికి గాణుగులను యేటా తయారు చేస్తూ వుంటుంది

నూనె ఆడడంలో నేనె, అచ్చుకం లో నేనె వచ్చేవస్థానాన్ని భర్తీచేసుకొనడానికి దూరలక్షులు విరాళం యివ్వబడింది రిలేటు పోకర్యం నూనె కొనే వారికి లభించడానికి గాను, అచ్చుకం యేజంట్లను నియమించి, వారికి యివ్వే నీబ్బంది పాడదు ఖర్చుల నిమిత్తం గ్రాంటులకు అవకాశంకల్పించబడింది.

సహకార సంఘాలు, రిజిస్టరైన నూనె వ్యాపార సంస్థలు నూనె గింజలను నిలవ చేసుకునే నిమిత్తం మరొకదు 10 లక్షల ఋణంగా యివ్వబడుతుంది

ఆంధ్ర ప్రభుత్వం, పట్టుబట్ట తయారీని కొండపల్లి బొమ్మల తయారీని, కలంకారి అద్దకాన్ని ప్రోత్సహించడానికి యోచిస్తున్నారు ఏజన్సీలో మూడుకేంద్రాలలోను, తదితర చోట్లను కట్టుపరిశ్రమాభివృద్ధికి పథకాలు తయారౌతున్నాయి

తిరుచానూరు (అలమేలుమంగాపురం) వీటికొప్పాకలలో పట్టుతోను పేమతోను, కర్రతోను అట వస్తువులు తయారుచేసే పరిశ్రమలను ప్రోత్సహించడానికి కూడా ప్రతిపాదనలున్నాయి విజయవాడలో సహకార పద్ధతులమీద అగ్గిపెట్టెల ఫ్యాక్టరికొకదానిని యేర్పాటు చేశారు

25 శాఖాశాలలోను, 16 జాతీయ వికాస కేంద్రాలలోను చెల్లం ఖండసరి తయారు చేసే స్కీములు పనిచేస్తున్నాయి వాటికి కొనగల రు 4,00,000 ల ఖర్చులోను కేంద్రం రూ 60,900ల గ్రాంటుగా యిచ్చింది కమ్యూనిటి ప్రాజెక్టు కేంద్రాలను 85 స్కీములు మంజూరుచేశారని 82 స్కీములను అమలుజరిపారని యీ పనిలో శిక్షణ యివ్వబడాలని, ఆధునిక పద్ధతులలో తయారైన గానుగలను యెలా వాడాలో 4000 మంది తెలుపులు (గాండ్లు) వారికి శిక్షణ యివ్వాలనికూడా యీపథకం లక్ష్యం తెలుకులవారికి, రిజిస్టరైన సంస్థలకు, సహకార సంఘాలకు అడిగిన వంటనే అధునిక గానుగలను పల్లె చెయ్యడానికి 25 గానుగల కొరకాలాలు నెలకొల్పబడి, ఆ ధర్మ కేంద్రాలకు తోడింద బడతాయి ఈ 25 కొరకాలాలు సంవత్సరానికి 500 గాలనుల చొప్పున తయారు చేస్తూ వుంటాయి

రాష్ట్రాన్నాయిలో మొత్తం 10 గానుగల పర్కపాపు బుంటాయి ఇదిపైన చెప్పినవాటన్న కొంచెం పెద్దవి వీటిలో ఒక్కొక్కటి జయ్యేనికి గాణుగులను యేటా తయారు చేస్తూ వుంటుంది

నూనె ఆడడంలో నేనె, అచ్చుకం లో నేనె వచ్చేవస్థానాన్ని భర్తీచేసుకొనడానికి దూరలక్షులు విరాళం యివ్వబడింది రిలేటు పోకర్యం నూనె కొనే వారికి లభించడానికి గాను, అచ్చుకం యేజంట్లను నియమించి, వారికి యివ్వే నీబ్బంది పాడదు ఖర్చుల నిమిత్తం గ్రాంటులకు అవకాశంకల్పించబడింది.

సహకార సంఘాలు, రిజిస్టరైన నూనె వ్యాపార సంస్థలు నూనె గింజలను నిలవ చేసుకునే నిమిత్తం మరొకదు 10 లక్షల ఋణంగా యివ్వబడుతుంది

ఆంధ్ర ప్రభుత్వం, పట్టుబట్ట తయారీని కొండపల్లి బొమ్మల తయారీని, కలంకారి అద్దకాన్ని ప్రోత్సహించడానికి యోచిస్తున్నారు ఏజన్సీలో మూడుకేంద్రాలలోను, తదితర చోట్లను కట్టుపరిశ్రమాభివృద్ధికి పథకాలు తయారౌతున్నాయి

తిరుచానూరు (అలమేలుమంగాపురం) వీటికొప్పాకలలో పట్టుతోను పేమతోను, కర్రతోను అట వస్తువులు తయారుచేసే పరిశ్రమలను ప్రోత్సహించడానికి కూడా ప్రతిపాదనలున్నాయి విజయవాడలో సహకార పద్ధతులమీద అగ్గిపెట్టెల ఫ్యాక్టరికొకదానిని యేర్పాటు చేశారు

25 శాఖాశాలలోను, 16 జాతీయ వికాస కేంద్రాలలోను చెల్లం ఖండసరి తయారు చేసే స్కీములు పనిచేస్తున్నాయి వాటికి కొనగల రు 4,00,000 ల ఖర్చులోను కేంద్రం రూ 60,900ల గ్రాంటుగా యిచ్చింది కమ్యూనిటి ప్రాజెక్టు కేంద్రాలను 85 స్కీములు మంజూరుచేశారని 82 స్కీములను అమలుజరిపారని కూడా తెలుస్తోంది అదనపోట్ల దంపుడుబియ్యం కేంద్రాలున్నాయి మరొకనాలుగుకేంద్రాల స్థాపన కూడా ప్రభుత్వం కృషిచేస్తోంది

పరిపరిశ్రమలకు ఆర్థికసహాయం చెయ్యడంలో సహకారంగాను, మరితత ఆధారంగాను వ్యవహరించడానికిగాను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆర్థికసంస్థ నెలకొల్పబడింది. ముందుముందు యిటువంటిసంస్థలు యింకా కొన్ని ప్రభుత్వం యోచిస్తున్నారు

ఆంధ్రరాష్ట్రానికి చెందినంతవరకు గృహపరిశ్రమాభివృద్ధికి సహకార సంఘాలు యేర్పాటుచెయ్యబడుతున్నాయి అటువంటివి 1955—56 సంవత్సరానికి 124 పనిచేస్తున్నాయి వీటిలో 15,044 మంది సభ్యులు గా వుండి రూ 2,88,251 ల బాటాధరం చెల్లించారు సహకార సంఘాల సభ్యులుగా వీరు తయారుచేసినవస్తువుల విలువ రూ 6,59,605 ల వరకు వుంది

లఘుపరిశ్రమల బోర్డువారి ఆర్థిక సహాయ ప్రణాళికప్రకారం సహకార సంఘాలు ఆర్థికసహాయాన్ని పొందవచ్చును బాటాధరంక్రింద ఒకవంతు సంఘంధరిస్తే, మిగతా 8 వంతులు, రెండుసంవత్సరాలలో తీర్చుకునే పద్ధతిని, కేంద్రప్రభుత్వ మిస్తుంది, 100 కి 75 వంతులు వ్యాపారధరం అప్పుపెడుతుంది, తినిభీ, నీబ్బంది ఖర్చులక్రింద మూడుసంవత్సరాలపాటు మొత్తంఖర్చులో సగంవంతు ప్రభుత్వం భరిస్తుంది

పైపద్ధతులో ఆర్థికసహాయాన్ని అందచేసి 8 సహకార గృహ పారిశ్రామిక సంఘాలను వృద్ధిలోనికి నేడలవాడు ప్రభుత్వం ఇవి కొరకు 20,88 లక్షల వ్యయంతో పదునుచేయడం, బియ్యందంపడం, నూలువడకడం, బట్టలు నేయడం, బొమ్మలుచెయ్యడం, బుట్టలల్లడం, పీచుపార పరిశ్రమను నిర్వహించడం ప్రోత్సహించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగావున్నారు.

కాబట్టి, నిరుద్యోగులుగావున్నవారు స్వతంత్రజీవనం గడపదలచినవారు, పరిశ్రమను ప్రోత్సహించి, దేశసంపదను వృద్ధిచెయ్యదలచినవారు సహకార సంఘాలను పెట్టుకుని కాని, యిదివరకే వుంటే వాటిలోచేరికాని, లాభంపొందడం మంచిది సంఘాలయేర్పాటుకు స్థానికసహకార సంఘముల దివ్యోటి రిజిస్ట్రారువారు, వారిసిబ్బంది పలహా లిస్తారు సంఘాలు రిజిస్టరైవుండేడుంచేత ప్రభుత్వం అప్పులిస్తుంది ఈ అవకాశాలను వినియోగించుకుని తాముభాగుపడి, దేశాన్ని, పరిశ్రమను భాగుపరచడం ప్రజలబాధ్యత

అమ్మకంపన్ను విధానం మారాలని వస్త్రాల వర్తకుల కోర్కె

సక్రమంగా నిబంధనల అమలుకు తోడ్పడితే బెడదలు ఉండవని హెచ్చరిక

ఏలూరు, ఏప్రిలు 8 : మిల్లుబట్టల మీద ప్రస్తుతం వసూలు చేస్తున్న అమ్మకపు పన్ను స్థానే ఎక్సైజు పన్ను విధించాలని నిర్ణయించి నందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తర్కాన్ని అభినందిస్తూ, మరమగ్గాలపై అమ్మకపు పన్ను విషయం కూడా ఆ విధానాన్నే అమలు చేయవలసినదిగా ప్రభుత్వాలనుకోరుతూ ఏలూరు బట్టలు, నూలు వర్తక సంఘం నిన్న జరిగిన తమ సంవత్సరోత్సవ సభలో తీర్మానించారు

పైవిధంగా మిల్లుబట్టలపై అమ్మకపు పన్నుతీసి వేసినందువల్ల చేనేత బట్టల చిల్లర అమ్మకాల మీదకూడా అమ్మకపు పన్నుతీసి వేయవలసిందని తీర్మానించారు

వార్షికోత్సవం, శ్రీ గాంధీ జాతీయ విద్యాలయంలో, శ్రీ సుంకరమ సలయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ ముసలయ్య ఈ విధమైన వర్తక సంఘాల ఆవశ్యకతను వివరిస్తూ, భీమవరంలో తమసంఘం బట్టల వర్తకాన్ని సక్రమంగా ఆజమాయిషీలో ఉంచడం వల్ల వర్తకులు కటుబాటులో, కష్టపడకుండా వర్తకం చేయగలగడమేకాకి ప్రభుత్వానికి అమ్మకం పన్ను సక్రమంగా వసూలు అవుతోందని, అన్నారు వర్తకపుపన్ను రాబడిపన్ను విధానాలలో గల లోపాల వలన ఆపేక్ష బాధలు పడుతున్నదనీ, సంఘాల ద్వారానే బాటిని వర్తకచేయడానికి వీలవుతుందనీ సక్రమమైన విధంగా ప్రభుత్వదృష్టికి తీసికొనివచ్చిన సందర్భాలలో, ప్రభుత్వం ఆ సూచనలను గౌరవించిందనీ అన్నారు

శ్రీ పచ్చిపులుసు సత్యనారాయణ తమనివేదిక సమర్పించారు

శ్రీ వంకిపాటి వెంకటనారాయణ మాటలాడుతూ, వర్తకులకు నేడు సంఘంలోగాని, ప్రభుత్వంలోగాని గౌరవం ఏమీ లేదన్నారు సంఘీభావం లేకపోవడమే దీనికి కారణం, సంఘీభావమే ఉంటే, యిదివరలో మదరాసు రాష్ట్రంలో బట్టలమిల్లు యజమానులు ప్రభుత్వాన్నే తలక్రిందు చేయగలరు. వ్యాపారం సక్రమంగా వడిపీ లెఖలు సరిగా ఉంచితే, ఎవరికీ భయపడనవసరం లేదన్నారు

ప్రభుత్వం ఒకప్రక్క ధాన్యపు ధరలను నిలబెడతానని ప్రకటించడం, మరోకంక, వ్యవధి యివ్వకుండా ధాన్యం మీద బ్యాంకులు యిచ్చిన అప్పులు వసూలు చేయవలసినదనీ ఉత్తర్వు లివ్వడంవల్ల వర్తకులు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు.

శ్రీ మూకేటి రామమోహనరావు ఉపన్యసిస్తూ, ప్రభుత్వం అమ్మకపు పన్ను చట్టం క్రింద నేరాలకు శిక్ష ప్రస్తుతం 1958 వరకూ నిలుపుదల చేసినందుకు భినందిస్తూ, తిరువాత కూడా ప్రభుత్వం దాని అమలులో పెట్టకుండా వర్తకులు తమ పడపడి వల్ల ప్రభుత్వానికి నష్టం చేస్తాలన్నారు ప్రభుత్వం పరిణామ సూచనలన్నిటికీ తగిన విలువ యిస్తున్నదన్నారు

తరువాత శ్రీ కొప్పరావూరి సత్యనారాయణ, శ్రీ చింతాసర్వారాయుడు, శ్రీ చెరుకుపాడ సుబ్బారావు ఉపన్యసించారు

కుమారి మోతే వేదకుమారి మాట్లాడుతూ కాంగ్రెసు విధానమైన సామ్యవాద సమాజ నిర్మాణానికి ప్రతిబంధకం కాని, ఏ విధమైన సహాయాన్నైనా వర్తకులకు చేయడానికి, వారి తరఫున శాసన సభలో విన్నవించడానికి తాను ఎప్పుడూ సిద్ధమే అన్నారు

ఈ క్రిందివారు నూతన కార్యవర్గంగా ఎన్నికైనారు అధ్యక్షుడు శ్రీ కనిగళ్ళ ప్రకాశరావు ఉపాధ్యక్షుడు - కొత్తమాను జగన్నాథరావు కార్యదర్శి శ్రీ సప్పవరపు ప్రసాదరావు సంయుక్త కార్యదర్శి శ్రీ యర్రారామచంద్రరావు, కోశాధికారి పట్నం వెంకటేశ్వరం (స్వ ని)

మదరాసు మంత్రులతో బంకర్ గోష్ఠి

మద్రాసు, ఏప్రిల్ 10 భారత దేశంలో అమెరికా రాయబారి శ్రీ బంకర్ యీనాళ ఉదయం మదరాసు సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌ను తితిదర మంత్రులను కలుసుకొని చాదాపు గంటసేపు యిష్టాగోష్టి జరిపారు శ్రీ బంకర్ యీ సందర్భమున మంత్రులతో ఉపాహారం పుచ్చుకున్నారు.

అస్సాం శాసనసభ కాంగ్రెస్‌పార్టీ

శ్రీ పేదీ శ్రీదేవేశ్వరశర్మల పోటీ

షిల్లాంగ్, ఏప్రిల్ 9 అస్సాం రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు నాయకుడి ఎన్నికసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాభా మేధీ, ఇదివరకటి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్ దేవేశ్వరశర్మల మధ్య పోటీ జరుగుతుంది.

రాష్ట్ర శాసనసభా కాంగ్రెసులోని తిరుగుబాటుదార్లు రాజీ ఇష్టపడనందువల్ల నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిపే కృషి ఆగిపోయింది అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ్ పర్యవేక్షణలో ఎన్నిక జరుగుతుంది ఎన్నిక ఫలితాన్ని శ్రీ శ్రీమన్నారాయణ్ రేపు ప్రకటిస్తారు

ఈ ఎన్నిక ఫలితం ఎటు తేలినా పరే కాంగ్రెసు వారందరూ పరస్పర సద్భావంతో, సహకారంతో జీవితాన్ని కృషి చేసి కాంగ్రెసుకు ఇతోధిక బలం సమకూర్చాలని తన గౌరవార్థం కాంగ్రెసు సభ్యులు చేసిన విందులో శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు

ఎన్నిక రేపు జరుగుతుంది ఏకగ్రీవంగా నాయకుని ఎన్నిక జరిపించేందుకు ప్రయత్నిస్తానని శ్రీ శ్రీమన్నారాయణ్ పత్రికా విలేఖరులకు చెప్పారు. "ఆకృషి విఫలమై తేసభ్యులు స్వేచ్ఛగా తమ నాయకుణ్ణి ఎన్నుకుంటారు పోటింగ్ పూర్తికాగానే ఫలితాన్ని ప్రకటిస్తాము పార్టీలో పరిస్థితులు ఇక్కడ లేవు కనుక ఎన్నిక ఫలితాన్ని ఢిల్లీనుంచి కాక ఇక్కడే ప్రకటిస్తాము."

జారింగ్‌దౌత్యంపూర్తి

జెనీవాకు తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 పనితిక్కార్ మధ్యవర్తి శ్రీ జారింగ్ నేడు ఇక్కడ సమాలోచనలు ముగించుకొని కరాచీకి బయలుదేరి వెళ్ళిపోయారు కరాచీలో రేపు శ్రీ సురవర్దీ ప్రభృతులతో మాట్లాడి, జెనీవాకువెళ్ళి, నివేదికను తయారుచేస్తారు దాన్ని ఈనెల 15 న భద్రతాసంఘం అధ్యక్షుడికి సమర్పిస్తారు

శ్రీ జారింగ్ నేడుబయలుదేరిపోతూ విమానాశ్రయంలో విలేఖరులతో రెండుమాటలు మాట్లాడారు అందులో కొత్తవిషయం ఏమీలేదు భారత ప్రభుత్వంతో తనసమాలోచనలు పూర్తి అయినాయని, ఇక ఇప్పుడు కరాచీ మీదుగా జెనీవాకుపోతున్నానని, ఏప్రిల్ 15 లోగా భద్రతాసంఘం అధ్యక్షుడుకి తనసందేశను సమర్పించగలనని ఆశిస్తున్నానని చెప్పారు

రేపు కరాచీలో ఆగుతానని కూడా ఆయన అన్నారు. అప్పుడు పాక్ ప్రభుత్వవాయకులతో మాటలుసాగవచ్చునని కూడా చెప్పారు

శ్రీ కృష్ణమీనన్, శ్రీ ఎం జె దేశాయ్, శ్రీ ఎం ఆర్ ఏ బేగ్, శ్రీమతి అల్వామిర్జా, పాకిస్తాన్ హైకమీషనరు శ్రీ మియాఇలాహీ ఉద్దాన్ ఖాన్ ఆయన్ను సాగనంపడానికి విమానాశ్రయం వచ్చారు

ఈ బయలుదేరడానికి ముందు శ్రీ జారింగ్ శ్రీ మీనన్‌తో ఒక గంటసేపు చర్చించారు ఈ సమాలోచనలో డా॥ ఎం కె సేన్ శ్రీ ఎస్ అర్ పిళ్లై, శ్రీ ఎస్ దత్తు, శ్రీ ఎం జె దేశాయ్‌లు కూడా పాల్గొన్నారు

శ్రీజారింగ్ విమానం రాత్రి 9 గంటకు కరాచీకు చేరినట్లు అక్కడినుంచి వచ్చినవార్తల వల్ల తెలుస్తున్నది ఇక్కడి విలేఖరులు "మీ దౌత్యం ఫలించిందా?" అని అడిగారు అయన ఏమీ సమాధానం చెప్పలేదు విమానం ఎంత త్వరగా దొరికితే, అంత త్వరగా కరాచీ నుంచి బయలుదేరి పోతానన్నారు.

ప్రణాళికలో గిరిజనాభ్యున్నతి

శ్రీకాకుళం జిల్లాకు 6లక్షల కేటాయింపు

శ్రీకాకుళం, ఏప్రిల్ 6 గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు ఆంధ్ర ప్రాంతానికి రెండవ పంచవర్ష ప్రణాళికలో రు 1,81,25,000, తెలంగాణా ప్రాంతానికి రు 19,27,000 కేటాయించారని గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ హెచ్ సాంబమూర్తి చెప్పారు గిరిజనులు వ్యవసాయం చేసుకునేందుకు భూములను ఇచ్చి, స్థిరనివాస కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు శ్రీకాకుళం జిల్లాకు రు 6 లక్షల కేటాయించారు మైలుకు రు 200 చొప్పున గిరిజన ప్రాంతంలోని 250 మైళ్ళ రోడ్లను వెడల్పు చేయించే పథకాలున్నవి

ఇరిగేషన్ కమ్యూనిటీ, పడ్రంగంలలో శిక్షణ ఇప్పించేందుకు రు 1లక్ష 50వేలు ఇటుకల పరిశ్రమలో శిక్షణ ఇచ్చేందుకు రు 1లక్ష 20వేలు కూడా కేటాయించారు రు 75వేల ఖర్చుతో 100 మందికి తాపీపని మేస్త్రీల శిక్షణ ఇప్పిస్తారు కేశ పరిశ్రమ అభివృద్ధికి రు 21వేలు కేటాయించారు సహకార పద్ధతితో మందపాలెం ఆటవీ సంపద వాణిజ్యం చేయించేందుకు రు 17,500 కేటాయించారు.

సంపాదకునకు లేఖలు :

కొన్ని దుకాణాలు అమ్మే చేనేత వస్త్రంపై పన్ను ఎందుకు?

ఆర్యా! ఆంధ్రప్రదేశములోని ప్రజలు ముఖ్యముగా చేనేతవస్త్రములను వుపయోగించుదురని అందరకూ తెలిసినవిషయమే అట్టిసందర్భములో, మనరాష్ట్రప్రభుత్వము చేనేతవస్త్రములకు మిల్లువస్త్రములతో కలిసి అమ్మినపుడు అమ్మకపుపన్నును విధించుచున్నారు ప్రత్యేకించి చేనేతవస్త్రములు అమ్మినపుడు అమ్మకపుపన్నును విధించుటలేదు మిల్లువస్త్రములతో కలిపిఅమ్మినపుడు, పన్నువిధింపు వర్తకులలో పాటీవిధానమును, చాటువ్యాపారమును, ప్రభుత్వము ప్రోత్సహించుచున్నట్లేగదా? ప్రజలు చేనేతవస్త్రములను వర్తకుకొణములోకొనిన యెడల పన్ను వెల్లించనవసరములేదు ప్రక్కనే మరియొకఅంగడిలో అనగా మిల్లు, చేనేతవస్త్రములు, కలిపి అమ్మే అంగడిలోకొనిన యెడల రు 100 కు రు 0-21-6 పన్ను వెల్లించవలసియున్నది ఇది ప్రజలకు చౌకగాను, పరిశ్రమనుపోషించు విధానమగునా? మిల్లువస్త్రములకు సింగిల్ పాయింటు అమ్మకపుపన్ను అమలుజరుపు సందర్భములో ముఖ్యముగా చిలర వ్యాపారస్తులు యివ్విధమైన పన్నును వెల్లించవసరములేదు కాని యీ చేనేతవస్త్రములకు ప్రత్యేకపన్ను విధింపువల్ల స్థానికఉద్యోగస్తుల జాలు తప్పుటలేదు మిల్లువస్త్రములు అమ్మేవారు చేనేతవస్త్రములను రాష్ట్రములో తయారగుసరుకులో కాల్లవంతునుగూడ అమ్ముటలేదు ఇందువల్ల ప్రభుత్వము వారికి చాలాస్వల్పఆదాయమూత్రమే రాగలదు ప్రభుత్వమువారు, చేనేతకు ప్రాధాన్యమిచ్చుచున్నారేగానివర్తకుని వద్దకు వచ్చువరికి లేదా చూపుచున్నారు. ఇది ప్రజాప్రభుత్వములో న్యాయముకాదని మీకు తెలుసును పన్నులు అమలుజరుపు విధానములో వ్యాపారస్తులను దూరము చేసికొనుట జరుగుచున్నది ఇటుల వివరించవలసిన యడల చాలవిషయములు గలవు అందులో ముఖ్యముగ మధ్యతరగతి వ్యాపారస్తుల యందు ప్రత్యేకమైన శ్రద్ధ వహించుట న్యాయము ఇతర సంస్థలను గుర్తించినట్లుగా మధ్యతరగతి వ్యాపార సంస్థలను గుర్తించుటలేదనే భావము జనాటకి ప్రజలలో కలుగుచున్నది ఈ సందర్భములో ప్రభుత్వం వారికి ఒక విజ్ఞప్తినిగూడ పంపించినాము

మామిడి శోభేశ్వరరావు,
కార్యదర్శి, తెనాలి వస్త్రవర్తకుల సంఘం

* * *

భవనం దొరికింది

సామగ్రి, ప్రారంభోత్సవం చేసే 'మంత్రి' కావాలి

ఆర్యా, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో స్త్రీల ప్రసూతి ఆస్పత్రిగానున్న పెద్ద భవనాన్ని నిర్మించి దాదాపు రెండు సంవత్సరములు అయినది జానికి యింతవరకూ ప్రారంభోత్సవము చేసినవారులేరు సదరు

పాకిస్తాన్ వ్యవహారాల్లో అమెరికా జోక్యం

రాయబారి క్వెట్టా ప్రసంగంపై పార్లమెంటులో గొడవ

సభ హక్కులు ఉల్లంఘించాడనే ఆరోపణ విచారణ సంఘానికి నివేదన

కరాచీ, ఏప్రిల్ 9 పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి పార్లమెంటు సభ్యుడ్డి నిమర్శిస్తూ, అమ్యా క్వెట్టాలో ఇచ్చిన ఒక ఉపన్యాసాన్ని, పార్లమెంటు హక్కుల సంఘం పరిశీలనకు పంపించారు సభ్యుల హక్కులకు భంగకారిగా అమెరికా రాయబారి మాట్లాడాడని, ప్రతిపక్షంవారు తెచ్చిన తీర్మానాన్ని పురస్కరించుకొని, ఈ పని జరిగింది

ప్రభుత్వం ఈ వ్యవహారం అంతదాకా పోకుండా చేద్దామని చూసింది గాని, లాభం లేకపోయింది ఒక సందర్భంలో పాక్ విదేశాంగమంత్రి, అమెరికా, పాకిస్తాన్‌కు డబ్బు ఇస్తున్నది గనుక, ఏ మాట అన్నా పడాలన్న అర్థం వచ్చే మాటలు మాట్లాడారు కాని సభవారు ఆయన్ను ఖాతరు చెయ్యలేదు ఈ విషయాన్ని హక్కుల సంఘం ముందుకు పంపించి, సంగతి ఏమిటో తేల్చవలసిందే నన్నారు

ముందు ఒక విరామ తీర్మానాన్ని తెస్తే దాన్ని సభాపతి త్రోసి గూడా వేశారు కాని ఆతర్వాత హక్కుల తీర్మానాన్ని తెచ్చి, సభ్యులు తమ పట్టును నెగ్గించుకున్నారు

ఇంతకీ పాకిస్తాన్‌లో అమెరికా రాయబారి శ్రీ హిల్‌డ్రెత్, నేరు చెప్పకుండా, శ్రీ మియా ఇఫ్తికారుద్దీన్‌ను విమర్శించారు అమెరికా తన శత్రువుల్ని కోరకపోతే, ఇతర దేశాలకు సహాయం చేస్తున్నదిగాని, ఇతర దేశాల కానును, ఓనును కోరిలేదన్నారు శ్రీ ఇఫ్తికారుద్దీన్ శ్రీ హిల్‌డ్రెత్ ఈ మాటలు, పార్లమెంటు హక్కులకు తగ్గాయ, పాకిస్తాన్ మర్యాదకు గూడా భంగకరంగా వున్నాయన్నారు

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ అమీర్ ఆజంఖాన్, చర్చ వాయిదా పడేట్లు చూద్దామని కొంత ప్రయత్నం చేశారు కాని సభవారు అందుకుఅమోదించలేదు ఈ వాయిదా మాట ఎత్తగానే సభ్యులంతా అందుకుఅంగీకరించాలంది విధిలేక అప్పుడు, ఈ విషయాన్ని హక్కుల సంఘం పరిశీలనకు పంపించడానికి అమోదించారు

విరామ తీర్మానం

ఇది అంతా జరగడానికి ముందు ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ యూసఫ్ కూరాన్, శ్రీ హిల్‌డ్రెత్ ప్రసంగాన్ని చర్చించాలంటూ విరామ తీర్మానాన్ని తెచ్చారు ఆయన తీర్మానంలో శ్రీ హిల్‌డ్రెత్ అన్నమాటలకు అభ్యంతరం తెలియజేశారు

హిల్‌డ్రెత్ అన్నదేమిటి

"పార్ పార్లమెంటు సభ్యులు ఆ పార్లమెంటులో మాట్లాడినంత మాత్రంచేత ఆపార పరిస్థితి చక్కబడదు ఈ మాట్లాడ్డంలో ఒక సభ్యుడు అమెరికా సహాయం సంగతి ఎత్తుకొని, అది పాక్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యంపెట్టుకోవడంలావుందిఅన్నారు అది తప్పు"

ఇట్లా ఈ అమెరికన్ రాయబారి పాక్ పార్లమెంటు సభ్యుల హక్కుల సంగూడా ప్రశ్నిస్తూ మాట్లాడ్డం అవమానకరంగా వున్నదని, దీన్ని గూర్చి వెంటనే చర్చ జరగాలని శ్రీ హరూన్ కోరారు రాయబారులు ఒకదేశం, ఒక దేశం మధ్య స్నేహం, గౌరవం, ఏర్పడేందుకు కృషి చెయ్యాలి, కాని ఇట్లా ఒకదేశం గౌరవాన్ని భంగం చేస్తూ మాట్లాడరు ఇది మన ఒక్కరి సమస్యే కాదు, అంతర్జాతీయ సమస్య గూడ ను అన్నారు

పార్లమెంటు సభ్యుణ్ణే ఆయన విమర్శించాడని ఎక్కడ వుంది అని సభాపతి ప్రశ్నించగా, తల, కళ్ళు, వున్న ప్రతివారికి, ఆ హిల్‌డ్రెత్ ఎవర్ని విమర్శించింది తెలుస్తూనే వున్నదని, ఆయన శ్రీ మియాఁ ఇఫ్తికరుద్దీన్‌ను విమర్శించారని శ్రీ హారూన్ జవాబు చెప్పారు

ఇఫ్తికరుద్దీన్ వివరణ

అప్పుడు శ్రీ మియాఁ ఇఫ్తికరుద్దీన్ లేచి ఈలా అన్నారు శ్రీ హిల్‌డ్రెత్ కాప్రసంగాన్ని విమర్శించాడనడానికి అభ్యంతరం ఏమీ వుండనవసరం లేదు నేనే పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని గూర్చి మాట్లాడాను 1950 ఎన్నికలలో అవామీలీగు తూర్పు పాకిస్తాన్‌లో విజయాన్ని సాధించినప్పుడు ఈ అమెరికా రాయబారి, ఇందువల్ల, కేంద్రంలో మార్పు మీరాదంటూ ఒక ఉపన్యాసం ఇచ్చాడు ఇప్పుడు గూడా అది ధోరణిలో మాటాడుతున్నాడు ఆయన ఉపన్యాసాలు, చేతలు, నా వాదాన్ని బలపరుస్తున్నాయి అమెరికా, తాను చెప్తున్న సహాయం ఆధారంగా మన దేశం విధానాలను అన్నంటిని, కాపోండి. ఈ మధ్య శ్రీ సెల్వన్ రాజ్ ఫెల్లర్, అమెరికా అధ్యక్షుడికి బ్రాపిన ఉత్తరం గూడా ఒకటి బయటపడింది అందులో గూడా, అమెరికా తాను సహాయం చేస్తున్న అన్నిదేశాల విధానాలను స్వయంగా శాసించాలని వుంది ఇప్పుడు అమెరికా రాయబారి ధోరణి అంతా ఇట్లా శాసిస్తున్న పద్ధతిలోనే వుంది ఇది మన జాతి గౌరవానికి, ప్రతిష్టకు అవమానం కల్గిస్తోంది ఈ అమెరికా రాయబారి అనుచిత వ్యక్తిగా ప్రకటించడం మంచిది దేశం మర్యాదను, ఈ పార్లమెంటు మర్యాదను కోరి నేను ఈ మాటలు ఇక్కడ చెబుతున్నాను ఈ విషయాన్ని ఇక్కడ ఎత్తుతున్నాను"

హక్కుల తీర్మానం

ఈ సంధ్యలో పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి సర్దార్ అమీర్ ఆజం కల్పించుకొని, ఇది హక్కులక్రిందకు వస్తుందిగాని, విరామచర్చకు విషయం కాదన్నారు అప్పుడు శ్రీ ఇఫ్తికారుద్దీన్ వెంటనే సభాపతికి హక్కుల తీర్మానాన్ని అందజేశారు ఆ తీర్మానాన్ని ఆయనే ప్రతిపాదించారు ఈలా అన్నారు అమెరికా ఇస్తున్న సహాయాన్ని పుచ్చుకుంటున్నందువల్ల, ఎటువంటి అమర్యాదలపైనా సహించవలసిన అవస్థలో దేశం పడిపోయింది అటువంటి స్థితికి దేశాన్ని తెచ్చిపెట్టారు పాకిస్తాన్‌కు అమెరికా సహాయం చెస్తోంది కాబట్టి, రాయబారి హిల్‌డ్రెత్, ఏదిపడితే, అది మాట్లాడగలవాడైపోయినాడు ఆమధ్య ఈయన పాకిస్తాన్‌ను అఫ్ఘనిస్తాన్‌కు బార్డర్ నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యవలసిందని ఆదేశించాడు ఇటువంటి ఆదేశాలను ఏమంటారు? పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కాక, ఇది ఏమిటి? అమెరికా, తన సహాయం పుచ్చుకుంటున్న దేశాల అంతరంగిక వ్యవహారాలలో ఎట్లా జోక్యం చేసుకుంటుందో, ఇరాన్‌లో ఈ మధ్య జరిగిన సంగతిని చూస్తే తెలిసిపోతుంది ఆ ఇరాన్‌లో ఎవరో బందిపోట్లు, ముగ్గురు అమెరికన్‌లను చంపారు అందుచేత అది జరిగినప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వాన్ని తొలగించి, కొత్త ప్రభుత్వాన్ని స్థాపించేదాకా, అమెరికా పూరుకోలేదు అక్కడ ఇందుకోసం, హుస్సేన్ అలా ప్రభుత్వం పడిపోయింది ఇంకో ప్రభుత్వం వచ్చింది ఈ ఉదంతాన్ని చూస్తుంటే, పాకిస్తాన్ ముఖాని వ్రాసి వున్న వ్రాత ఏమిటో తెలుస్తూనే వుంది ఆ గతి మనకు పట్టకుండా చూచుకోవాలి

'సహాయం తీసుకొంటాం తిడితే పడేది లేదు'

శ్రీ ఇఫ్తికారుద్దీన్‌ను పీర్ మహమ్మద్ ఆలీ (ముస్లింలీగు) బలపరిచారు ఇక్కడ శ్రీ హిల్‌డ్రెత్ ఎవర్ని విమర్శించాడన్నది ప్రశ్నకాదని, రాయబారి మర్యాదలను అనుభవిస్తూ ఈ అమెరికా రాయబారి పాకిస్తాన్‌ను అవమానించాడన్నది ప్రధానమైనదని ఆయన అన్నారు "అమెరికా సహాయం చెస్తోంది నిజమే కాని చెప్పలు గూడా పుచ్చుకోడతామంటే, సహించడం కష్టం" అన్నారు

రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు శ్రీ ఖిజిల్ బస్తీ గూడా శ్రీ ఇఫ్తికారుద్దీన్‌ను బలపరిచారు ఆయన తాను శ్రీ హిల్‌డ్రెత్‌ను స్వయంగా ఎరుగుదునని, అయినా ఆయన అన్నమాటలు జాతి మర్యాదకు భంగం కల్గిస్తున్నవిగా వున్నాయని అన్నారు

శ్రీ అమీర్ ఆజం మళ్లీ సభవారిని కోంచె ఆగవలసిందని శ్రీ హిల్‌డ్రెత్ ఉపన్యాసపాఠం పచ్చే దాకా ఆగి చూస్తాం తరువాని సభవారిని కోరారు

శ్రీ మంతాజ్ దౌలతానా అట్లాగే ఆగేందుకు విల్లేదన్నారు "శ్రీ హిల్‌డ్రెత్ ఏమి మాట్లాడారో అది పత్రికల్లో పడింది దాన్ని ఎవ్వరూ ఖండించలేదు అందువల్ల ఆ మాటలు ఆయన అన్నాడనే రుజువు అవుతోంది ఇంతకీ ఒకానొక దేశం అనగానే ప్రభుత్వం ఇట్లా ఎందుకు మాడలిపోతూవుంటుందో వాకు అర్థం కాకుండా వుంది" అన్నారు

శ్రీ హిల్‌డ్రెత్ ప్రసంగం వల్ల సభ్యుల హక్కులకు భంగం కల్గింది అని నేను అనను అని శ్రీ దౌలతానా వివరించేశారు నేను అనేది ఇది శ్రీ హిల్‌డ్రెత్ ప్రసంగం పాకిస్తాన్‌లో ప్రజాస్వామికమైన హక్కులకు దెబ్బ తీసేదిగావుంది ఇప్పుడు దీన్ని విచారిస్తే అమెరికా, పాకిస్తాన్ సంబంధాలు చెడిపోవలసిన అవసరం ఏమీ లేదు శ్రీ హిల్‌డ్రెత్ మాటలు ఈ దేశం గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి ఆ మాటల్లో మర్యాద ఏమీ కన్పించడం లేదు అన్నారు

శ్రీ అమీర్ ఆజం ఇంకో పారి చర్చను వాయిదా వేయడం తగునని సూచించారు దానిలో సభలో గల్లంతు బయలుదేరింది చేసేదిలేక ప్రభుత్వం ఆ తీర్మానాన్ని, హక్కులసంఘం పరిశీలనకు పంపించడానికి అమోదించింది.

ఏటికొప్పాక చక్కెర ఫాక్టరీ నిర్వహణ

తమకుకూడా వాటా ఇవ్వమని కార్మికుల విజ్ఞప్తి

ఏటికొప్పాక, ఏప్రిల్ 8 ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ కొత్త 5000 గాటాలను మంజూరు చేసినందుకు సంతోషం ప్రకటించి వాటితో నూటికి 20 వాటాలను చక్కెర ఫ్యాక్టరీ కార్మికులకు ఇప్పించవలసినదిగా ఈ నెల మొదటి తేదీన జరిగి ఏటికొప్పాక చక్కెర ఫ్యాక్టరీ కార్మిక సంఘ తృతీయవార్షికోత్సవంలో విజ్ఞప్తిచేసింది సమావేశానికి శ్రీ కె ఎస్ శాస్త్రి అధ్యక్షత వహించారు

శ్రీయుతులు వెంకటపతిరాజు, బి కృష్ణమూర్తిగారలు ప్రసంగించారు

ఈ క్రింది కొత్త కార్యవర్గం ఎన్నికైనారు

గౌరవాధ్యక్షుడు - శ్రీ బి. యస్ మల్లిఖార్జునరావు, అధ్యక్షుడు - శ్రీ కె యస్ శాస్త్రి, ఉపాధ్యక్షుడు - శ్రీ బి రాజగోపాలరాజు, ప్రధాన కార్యదర్శి - శ్రీ వీరెట్టి కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి - శ్రీ సి బి వెంకటపతిరాజు, కోశాధికారి - శ్రీ పప్పల అప్పారావు, మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులు

గజదొంగల పశ్చాత్తాపం

ఇండోర్, ఏప్రిల్ 10 మధ్య ప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభి సీతారామయ్య వద్దకు స్వయంగా వచ్చి లొంగిపోయిన ఎనిమిది మంది గజదొంగలూ, తమ భార్యలూ బిడ్డలను బాధించనీయ వద్దని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రం అందచేశారు తమకుటుంబాలకు జీవనోపాధికి ఏర్పాటు చేయించవలసిందని వారు కోరారు

దొంగతనాలు చేసినందుకు తమదుష్ప్రవర్తనకు వారు పశ్చాత్తాపం చెందుతున్నట్లు తెలుపుతూ, సర్వస్వత అలవరుచుకొని సన్మార్గంలో జీవించడానికి అవకాశం కలిగించవలసిందని వారు గవర్నరును ప్రార్థించారు

మంత్రిపదవులకోసం శ్రీ నాయర్‌కు విన్నపం

తన పని గాదని కాంగ్రెస్ కార్యదర్శి జవాబు

హైదరాబాదు, ఏప్రి 10 మంత్రివర్గం విస్తరణగూర్చి గాని, కాంగ్రెసు పక్షంలోని ముఖాలకు ప్రాతినిధ్యమునకు సంబంధించిగాని, ఆఖరుకు మంత్రివర్గంలో ఎంతమంది వుండాలనే విషయంగూర్చిగాని శ్రీ సంజీవరెడ్డికి వ్యతిరేకులనేవారితో చర్చించటానికి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె పి మాధవన్ నాయర్ నిరాకరించినట్లు తెలిసింది ఈ విషయాలు పార్టీ నాయకుడు చూసుకోవలసినవని, తన ప్రస్తుత కర్తవ్యానికి సంబంధంలేదనికూడా శ్రీ నాయర్ అన్నారట.

శ్రీ మాధవన్ నాయర్ ఇవ్వాళ ఉదయం శాసనసభా కాంగ్రెసు పక్షనాయకుని ఎన్నికజరిపించటానికి వచ్చారు వచ్చిరాగానే శ్రీ నాయర్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును కలుసుకుని మాట్లాడారు

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించే కొంతమంది శాసనసభ్యులు గత రాత్రి రహస్యసమావేశంజరిపి శ్రీ మాధవన్ నాయర్‌కు తమదృక్పథం తెలియజేయటానికి ప్రయత్నించినట్లు లచ్చన్న శ్రీ కందుల ఓబుల రెడ్డి రొక్కం లక్ష్మీనరసింహంగారు, కల్లూరి చంద్రమౌళి, డాక్టరు చెన్నారెడ్డి గార్లతో ఒకఉపసంఘాన్ని నియమించారు

శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో తమ ముఖాలకు బలానికి తగిన ప్రాతినిధ్యం లభించలేదని వారి అభిప్రాయం గా కనిపిస్తుంది కనీసం ఈసారైనా తమ బలాన్ని బట్టి అయినా తగినప్రాతినిధ్యం ఇవ్వాలని వారి అభిప్రాయం గా కనిపిస్తుంది ఇరుపక్షాలవారు తమ బలమును అతిశయించి చెప్పుకుంటున్నారు గనుక అవసరమైతే బలంప్రదర్శించుటకు పోటీజరగాలనుకుంటున్నారు పోటీజరగాలని ముప్పటగావుంటే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని మాత్రం వాయకు హామీ ఇచ్చారు అవసరం లేదనుకుంటే పోటీలేకుండా వుంచేందుకు తోడ్పడతామని చెప్పారు ముఖాలతోగాని, ముఖా ప్రతినిధులతోగాని తాము చర్చించ దలచలేదని శ్రీ నాయర్ స్పష్టం చేశారు

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడిన తరువాత శ్రీ మాధవన్ నాయర్‌ను శ్రీ లచ్చన్న మినహా వ్యతిరేకవర్గంవారి ఉపసంఘం కాంగ్రెసు కార్యదర్శిని కలుసుకుని గంటసేపు పైగా చర్చలు జరిపారు వీరు మరల ధి మ్యత్ కార్యక్రమము ను నిర్ణయించుకొనుటకు తమ మిత్రులను సమావేశపరచినట్లు తెలుస్తుంది

అంతకు పూర్వం శ్రీ నాయర్ పత్రికా ప్రతినిధులతో ఎన్నిక అవసరమైతే కాంగ్రెసు అధిష్టానవర్గం ఇచ్చిన సూచనలనుపరించి ఎన్నిక జరుపుతామన్నారు పార్టీలోని మరో వర్గానికి ప్రాతినిధ్యం ఇచ్చే విషయమై నాయకుని సలహా ఏమైనా ఇస్తారా అనగా "నేను అందుకు రాలేదు. అయితే పోటీ వుంటేనే ప్రాతినిధ్యం లభిస్తుందనుకోవటం పొరపాటు నిజానికి పోటీలేనందుకు భిన్నంగా జరుగవచ్చును" అని శ్రీ నాయర్ చెప్పారు

రు6 ల అదనపు కరవు భత్యం కొందరి మినహాయింపు

హైదరాబాదు, ఏప్రిల్ 10 "వందిఅంతకులోపు నెలజీతాలుపచ్చే ఉద్యోగులకు ఇద్దామని నిర్ణయించుకున్న ఆరు రూపాయల అధిక కరువుభత్యం, కేంద్రప్రభుత్వం రేట్లప్రకారం కరువు భత్యం పుచ్చుకుంటున్నవారికి లభించదు" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటనచేసింది

ఈ ప్రకటనలో ఇలా వుంది "1957 ఏప్రియల్ నెల నేడిన ప్రభుత్వం తన కేంద్ర, స్థానిక సంస్థల్లోనూ, ప్రభుత్వ పారిశ్రామిక వ్యాపార సంస్థలలోనూ, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ పనిచేస్తున్న ఉద్యోగులకు, కరువుభత్యంతోపాటు వందరూపాయలు, అంతకులోపు నెలజీతాలు సంపాదించేవారికి కరువు భత్యం మరో 6 లు పెంచటానికి నిశ్చయించుకుని ప్రకటన చేసింది ఈ ఇస్తున్న భత్యాలు ఇచ్చే రకం ఉద్యోగాల్లో కేంద్రం కొలువులోవున్న ఉద్యోగుల జీతభత్యాలకు మించిపోకూడదనికూడా ఒక మరతును విధించుకునివుంది అందువల్ల కేంద్ర ప్రభుత్వంరేట్ల ప్రకారం భత్యాలు తీసుకుంటున్నవారికి ఈ అదనపు సౌకర్యం కల్గించదు 1957 ఏప్రియల్ 1 నుంచి ఈ వుత్తర్వు అమలులోకి వస్తుంది అంటే మేనెల 1 వరకేడిన ఇచ్చే జీతంతో ఇస్తారు.

మైసూరు మంత్రివర్గ నిర్మాణ సమస్య

బెంగుళూరు, ఏప్రిల్ 9 మైసూరు కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడు శ్రీ ఎస్ నిజలింగప్ప ఇవ్వాళ ఉదయం నాయకుడుగా ఎన్నికయిన తరువాత మొదటిసారిగా గవర్నరును కలుసుకుని మంత్రివర్గ నిర్మాణం గూర్చి చర్చించారు

ప్రమాణ స్వీకరణకు ముహూర్తం ఇంకా నిర్ణయం కాలేదని తాము గురువారం కాంగ్రెసు పెద్దలతో మంత్రివర్గ నిర్మాణం గూర్చి సంప్రదించుటకు ఢిల్లీ వెళుతున్నామని శ్రీ నిజలింగప్ప తెలియజేశారు

ఢిల్లీలో వుంటే మూడు రోజుల్లో సాండూరులో ఉక్కు కర్మాగారమును భద్రావతిలో ఓడల నిర్మాణ కేంద్రమును ఏర్పాటు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరగలమని శ్రీ నిజలింగప్ప చెప్పారు

సూయజ్‌లో యథాపూర్వం నౌకా రవాణా ప్రారంభం

ఆటంకాలన్నీ తొలగించినట్లు మరమ్మతు అధికారి ప్రకటన

కైరో, ఏప్రిల్ 9: సూయజ్ కాలువలో రవాణాకు అన్ని ఆటంకాలూ తొలగిపోయినవని ఇవాళ సమితి సూయజ్ మరమ్మతు అధికారి జనరల్ రేమండ్ వీలర్ ప్రకటించారు

సూయజ్ మరమ్మతు పనిలో ఏడు దేశాలకు చెందిన 450 మంది కృషీవులు శ్రీ వీలర్ ప్రకటించారు 81 నౌకలతో మరమ్మతు పనిలో పాల్గొన్నవీరు" సమితి ఉన్నత అదర్శాలతో" వ్యవహరించారన్నారు

ఇవాళ 20,776 టన్నుల ఇటాలియన్ పెట్రోల్ వాహకనౌక ఒకటి సూయజ్ కాలువ ప్రవేశించింది రవాణాస్థం భించిన తరవాత ఈ నౌకే సూయజ్ ప్రవేశించినది ఇదే పెద్ద నౌక.

కాలువలో మళ్ళీ మామూలులోదుకు మేటలు త్రవ్వారు రవాణాకు సంబంధించిన తంతివగైరా పడుపాయాలు మరమ్మతియినాయి దీపస్తంభాలన్ని యథాప్రకారం వెలుగుతున్నాయి

బ్రిటిష్, ఫ్రెంచి, ఆస్ట్రేలియన్ నౌకా సంస్థలతో ఈజిప్షియన్ నౌకా సంస్థలు వ్యవహారాలు సాగించడానికి కైరో ప్రభుత్వాన్ని ఇవాళ అనుమతి ఇచ్చింది

ఈజిప్టు అమెరికాల చర్చల్లో ప్రతిష్టంభన

కైరో, ఏప్రిల్ 9 సూయజ్ సమస్యపై అమెరికా ఈజిప్టుల మధ్య సాగుతున్న చర్చలలో ప్రతిష్టంభన ఎర్పడిందని రెండు కైరో పత్రికలు తెలుపుతున్నాయి

కాలువ యాజమాన్యంలో ఇతర రాజ్యాలకు వాటా ఉండాలని అమెరికా చేసిన ప్రతిపాదనను ఈజిప్టు నిరాకరించిందట

కైరోతో విమానప్రయాణీకులకు సదుపాయం

డమ్మం, ఏప్రిల్ 9 కైరోమీదుగా విమానాలలో ప్రయాణంచేసే బ్రిటిష్ ఫ్రెంచి ప్రయాణీకులను ఎలాటి ఇబ్బందులూ పెట్టరని ఈజిప్టు అధికారులు ఇవాళ ప్రకటించారు (ఇజ్రాయేలీ పేరుల సంగతి విశేషమీ చెప్పలేదు)

ఈజిప్టుకు యాత్రికులుగా వచ్చే బ్రిటిష్ ఫ్రెంచి పేరులు కాపచ్చునని కైరో అధికారులు ఆహ్వానించారు

సూయజ్ యుద్ధం ప్రారంభమైన తరువాత భారతదేశ విమానాలు మినహా పాశ్చాత్యుల ప్రయాణపు విమానాలు కైరోలో దిగడంలేదు ఏప్రిల్ 15 నుంచి దమ్మి విమానాలు మాత్రం దిగుతాయి

టెండరు నోటీసు

నాగార్జున సాగర్ డాం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్, విజయపురం, ఉత్తరం, నలగొండజిల్లా, వారిచే, డాం ప్రదేశములో, ఎడమకాలువలోని వారి ఆఫీసువద్దు 17-4-57 తేది మధ్యాహ్నం 4 గంటలవరకు దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు తీసుకొనబడి, అదేరోజు 4-15 గంటలకు తెరువబడును టెండరు ఫారములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్ వారి ఆఫీసువద్దు 15-4-57 నుండి 16-4 57 తేదివరకు ఆఫీసు పనిచేయు రోజులలో రూ॥ 4/- చెల్లించి పొందవచ్చును

పనిపేరు -ఎడమ కాలువ కుడివైపు ఫీ॥ గ్రౌట్ మెటల్ తయారుచేసి సప్లయిచేయుట

బయానా మొత్తం -రు 1800 (వెయ్యి మూడువందల రూపాయలు) మాత్రము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హిందూమత ధర్మాదాయ పరిపాలన శాఖ, గుంటూరు.

G O Ms No 159 తేది 21-2-57

విద్యా, ధర్మాదాయశాఖవారి జి ఓ. నెం ఎం ఎస్ నెం 1476/1-8-1955 తేదిగల ఆర్డరులో, మద్రాసు హిందూమత ధర్మాదాయసంస్థ చట్టము 51 లోని సబ్ సెక్షన్ (1) లోని, నిబంధనల ప్రకారము, తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా, ద్రాక్షారామం గ్రామములోని పైడాపారి సత్రం అని పిలువబడే ధర్మాదాయసంస్థను హిందూమత ధర్మాదాయసంస్థ చట్టము 51 నిన్ని సదరు చట్టము క్రింద చేయబడిన నిబంధనలన్నియు కర్తింపజేయుటకై ఒక నోటిఫికేషన్ ప్రకటించి, సదరు ధర్మాదాయసంస్థ నిమయములో అప్పజెప్పగలవారు, పైన తెల్పిన చట్టము సదరు చట్టము క్రింద చేయబడిన నిబంధనలు సదరు ధర్మాదాయసంస్థకు వీలు కర్తింపచేయరాదో తెలుపు కోరవలసి సదరిగా కోరియుండిరి సదరు ధర్మాదాయసంస్థ క్రమముగానే నిర్వహించబడుచున్నదనియు, జరుగబోవు చర్యలను అవుదల చేయుతలపిన దనియు ట్రస్టీలు కోరియుండిరి హిందూమత ధర్మాదాయ పరిపాలనశాఖ కమిషనరు మరియు కోర్టు ఆఫ్ వార్డ్స్ వారి సలహాతో గవర్నమెంటువారు సదరు మనాజరును పరిశీలించి, ట్రస్టీలు తెలియజేసిన ఆక్షేపణలు నిరాధారమైనవని తీర్మానించిరి సదరు ధర్మాదాయ సంస్థ క్రమముగా నిర్వహింపబడుచుండుట లేదని ప్రభుత్వమువారికి నమ్మకము కలిగినది అందుచేత సదరు ధర్మాదాయ శ్రేయస్సుకొఱకు మద్రాసు హిందూమత ధర్మాదాయసంస్థల చట్టము 1951, మరియు సదరు ధర్మాదాయ చట్టము క్రింద చేయబడిన నిబంధనలు, పైన తెలిపిన ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయ వలసిన దనియు తీర్మానించిరి అదే విధముగా మద్రాసు హిందూమత ధర్మాదాయ సంస్థ చట్టము 1951, చట్టము క్రింద చేయబడిన నిబంధనలు సదరు ధర్మాదాయసంస్థకు అమలు జరుపడమైనది

ఇందుకు జతపర్చిన ఉత్తర్వు ఆంధ్రప్రదేశ్ గెజిట్టుతో ప్రకటింపబడును

(గవర్నరు అనుమతితో)

కే. యస్ అనంతరామన్,
ప్రభుత్వ కార్యదర్శి

అనుబంధము

నోటిఫికేషన్

మద్రాసు హిందూమత ధర్మాదాయ సంస్థల చట్టము 1951 (మద్రాసు అక్టు 19 ఆఫ్ 1951)లోని సెక్షన్ 58 యొక్క సబ్ సెక్షన్ -(1) ప్రకారం తమకు సంక్రమించిన అధికారముల ప్రకారము ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు పై చట్టములో సెక్షనులన్నియు మరియు సదరు చట్టముక్రింద చేయబడిన నిబంధనలన్నియు, తూర్పు గోదావరిల్లా, రామచంద్రపురంతాలూకా, ద్రాక్షారామం గ్రామములోని పైడాపారి సత్రం అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు వర్తింపబడునని ఉత్తర్వులు ఇస్తున్నారు

కే యస్. అనంతరామన్,
ప్రభుత్వ కార్యదర్శి

వంతు పెట్టుకోకుండా అణ్వస్త్రపరీక్షలు మానాలి

అణుశక్తిరాజ్యాలకు రాధాకృష్ణన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 ప్రపంచంలోని అణుశక్తి రాజ్యాలు అణువు ఉదజని బాంబులపరీక్షలను మానుకోవాలని, ఈరాజ్యాలలో ఒకరాజ్యం అందుకు ఒప్పుకోడం లేదని, ఇంకో రాజ్యం వాటిని సాగించడం పనికి రాదని ఏరాజ్యానికి ఆరాజ్యం కాస్తైనా, మరతులు లేకుండా ఈపరీక్షలను మానుకోవాలని, భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ఒక విజ్ఞప్తిచేశారు

మానవుల శ్రేయస్సు, భవిష్యత్తు, ఈపరీక్షలు ఆగడం మీద ఆధారపడివుంది అందువల్ల అణుశక్తి రాజ్యాలు మేమూ, కాకా, అని ఆలోచనలలో పడిపోతే, ఈపోటీదారిని పోటి పాగి సాగిపోతూనే వుంటుంది గాని, ఆగదు అని గూడా ఆయన అన్నారు

ఉపరాష్ట్రపతి ఈమాటలను భారత రైల్వే భాయాచిత్ర ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ అన్నారు, ఈ ప్రదర్శనలలో చైనా, రష్యా, బ్రిటన్, జెకోస్లోవేకియా, యుగోస్లావియాలు గూడా పాల్గొంటున్నాయి ఇవివారం రోజులు జరుగుతాయి. రైల్వేబోర్డువారు వీటిని ఏర్పాటు చేశారు.

డా॥ రాధాకృష్ణన్, ఈ వివిధదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు స్వాగతం ఇస్తూ, రాజకీయాలతో సంబంధం లేకుండా వివిధదేశాలను పన్ని హితపరచే ప్రతిప్రయత్నము హర్షించదగినదని, అది సత్యమైనమార్గంఅని, మానవులు మానవులుగా వుండాలంటే, ఇటువంటి పనులే ఇంకా జరిగి, మానవ సమాజం పన్ని హితంకావలసివున్నదని, అందుకు జరుగుతున్న ప్రయత్నాలలో ఇదిఒకటి అని అన్నారు

ప్రపంచంలో కొన్ని రాజ్యాలు ఇంకా పైనికశక్తిని పూజిస్తూ, అనాగరికంగా ఆశక్తిని, ఇతర దేశాలలో ప్రయోగిస్తున్నందుకు ఉపరాష్ట్రపతి విచారించారు ప్రపంచాన్నంతా నాశనంచేయగల అణుశక్తిఆయుధాల నిర్మాణంలో నిమగ్నులై, కొందరు పోటీపడుతూ పనిచేస్తూ వుండటాన్నిగూడా ఆయన ఈసభ దృష్టికితెచ్చారు ప్రపంచంలో ప్రజలు ఈరకం ఆయుధాల పరీక్షలవన్నా మానండిఅనికోరుతున్నారు ఆపరీక్షలవల్ల క్షేమం లేదని తెలిసికూడా, ఆరాజ్యాలు వాటిని మానడం లేదు ఈరాజ్యాలలో ఒక్క రాజ్యమైనా, ధైర్యంవహించి, ఆ పరీక్షలను మానకోలేదా అని నేను అడుగుతున్నాను అట్లా ఒకరాజ్యం చేస్తే, తక్కినరాజ్యాలుకూడా అట్లా చేస్తాయన్న ధైర్యం కాకుపుంది అన్నారు.

దాడిఉంటే కండక్టరు ఉద్యోగం ఇవ్వరు

వాటింగ్ హోమ్ (ఇంగ్లండ్), ఏప్రిల్ 9

బస్సు కండక్టర్లకు దాడులు ఉంటే స్త్రీలకు ఇష్టంఉండదు, చిన్న పిల్లలు జడుసుకుంటారు అందువల్ల వాటింగ్ హోమ్‌లో (ఇంగ్లండు) బస్సు కండక్టరు ఉద్యోగాలు దాడులు లేనివారికే ఇస్తున్నారు, అని అక్కడి పోటారు రవాణాధికారి చెప్పారు.

ఇటీవల సర్దార్ జామాల్ అనే సిక్కు జాతీయుడు కండక్టరు ఉద్యోగానికి దరఖాస్తుపెడితే, గడ్డం తీసెయ్యాలని అధికారులు మరతుపెట్టారు అంగువల్ల అతడు ఎలిజబెత్ రాణికీ, ప్రధానమంత్రి మాక్మిలన్‌కీ లేఖలు వ్రాశాడు

అలా మరతుపెట్టడానికి కారణం చెపుతూ వాటింగ్ హోం రవాణా అధికారి, ఇందులో జాతివల్ల విచక్షణ చెపినది ఏమీ లేదనీ, ప్రస్తుతం 90 మంది రంగుజాతులవారు ఈ రవాణాశాఖలో ఉద్యోగం చేస్తున్నారనీ చెప్పాడు సవార్డ్ జామాల్ పట్టభద్రుడు.

వాతావరణం

మద్రాసు, ఏప్రిల్ 10

	అధికోష్ణం (సెంటీగ్రేడ్)	అల్పోష్ణం (సెంటీగ్రేడ్)
కళింగపట్నం	88	26

శాసనసభల్లో పి. ఎస్. పి. విడిపార్టీగానే ఉంటుంది

జాతీయ కార్యవర్గ నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 8: వివిధ రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన ప్రజా సోషలిస్టు సభ్యులు ఏ పక్షంతోనూ సంబంధం లేకుండా, ప్రత్యేక పక్షంగానే వ్యవహరించాలనీ, బడ్జెట్ సమిష్టి విషయాలలో ఇతర పక్షాలతో సహకరించవచ్చునని ప్రజా సోషలిస్టు పక్ష జాతీయ కార్యవర్గం తీర్మానించింది

సంయుక్త మహారాష్ట్ర సమితి, మహా గుజరాత్ జనతా పరిషత్ సమాఖ్యలతో కలిసి పోటీచేసిన బొంబాయిరాష్ట్రంలో సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్ రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించి, ఈ సమాఖ్యలతో కలిసి కృషి చేయాలన్నారు ఈ భాషా రాష్ట్రాలు మినహా మిగతా విషయాలలో ఈ రాష్ట్రంలో కూడా ప్రజా సోషలిస్టు సభ్యులు ప్రత్యేక పక్షంగానే వ్యవహరిస్తారని పేర్కొన్నారు

రాజకీయ పక్షాలతో సంబంధం లేకుండా, ఈ రెండు సమాఖ్యల సభ్యులు రెండు వర్గాలుగానే ఉండాలనీ, ఈ సమాఖ్యలలోని పక్షాలు విడిపోరాదనీ సమితి, పరిస్థితులూ కూడా ఇదివరలో నే తీర్మానించాయి

ఆగస్టులోగాని, సెప్టెంబరులోగాని ప్రజాసోషలిస్టుపక్ష జనరల్ కౌన్సిల్ సమావేశం జరపాలని జాతీయ కార్యవర్గం నిశ్చయించింది

ఈ సమావేశంలో వివిధరాష్ట్ర పక్షాల అధ్యక్షు, కార్యదర్శులు ఎన్నికల ఫలితాలపై వివరిస్తారు అనంతరం ఈ పక్షం అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయిస్తారు

బాలాలో జేపాలో జరిగే ఆసియా సోషలిస్టు సంఘ బ్యూరో సమావేశంలో పాల్గొనేందుకు ఆశోక మెహతా, ప్రేం భాసిన్‌లను నియమించారు ఎన్నికల దరఖాస్తులను దాఖలు చేసేవారికి న్యాయశాస్త్ర విషయాలలో పార్టీకి సలహా ఇచ్చేందుకూ ఈ పక్ష ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్ కె కరంత్ అధ్వర్యంలో తొమ్మిదుగురు సభ్యులు గల ఒక సంఘాన్ని నియమించారు

సభ్యులను చేర్చే గడువు జూన్ 30 తో ఆఖరు

ఈ సంవత్సరం పార్టీ సభ్యులను చేర్చడానికి జూన్ 30 ని ఆఖరు తేదీగా నిశ్చయించారు రాష్ట్ర సంఘాలు ఆగస్టు 15 లోగా సభ్యులజాబితాలను కేంద్రానికి పంపాలి ఆనంతరం పార్టీ సభ్య సమావేశపు తేదీనీ, ప్రతినిధుల ఎన్నికల కార్యక్రమాన్నీ కార్యవర్గం రూపొందిస్తుంది

క్రిందటిసంవత్సరం పార్టీలో కొన్ని విభేదాలున్నా, సభ్యుల సంఖ్య ఒక లక్ష హెచ్చిందనీ, మొత్తం మూడు లక్షలమంది చేరారనీ ఈపక్ష సంయుక్త కార్యదర్శి శ్రీ భాసిర్ తెలిపారు

దశాంశపద్ధతి జాబితాలను అమలు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు అయితే ఆ జాబితాలను ప్రవేశపెట్టిన పద్ధతిని విమర్శించారు ఈ కొత్త జాబితాలలోని తప్పులూ, లోపాలు హెచ్చించడాన్ని విమర్శించారు.

తీర్మానంవల్ల అనేక చిక్కులు ఏర్పడతాయి

జాతీయ కార్యవర్గ తీర్మానంవల్ల అనేక చిక్కులు కలుగుతాయని మహారాష్ట్ర ప్రజాసోషలిస్టుపక్ష కార్యదర్శి శ్రీ యస్ యం జోషీ అన్నారు ఈయనే సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యదర్శికూడా ఈతీర్మానం వల్ల వచ్చే పరిస్థితిని మహారాష్ట్ర ప్రజాసోషలిస్టు కార్యవర్గం, అవసరమైతే సర్వ సభ్య సమావేశమూ పరిశీలిస్తాయన్నారు

సమితి, పరిషత్తులలో ఉన్న సంబంధాలను నిలుపుకోవాలనే ఉద్దేశంతోనే జాతీయ కార్యవర్గం తీర్మానంచేసిందనీ ఈ సమాఖ్యలనుండి విడిపోమని పార్టీ సభ్యులను ఆదేశించలేదనీ ప్రజాసోషలిస్టుపక్ష సంయుక్త కార్యదర్శి శ్రీ పేరీ భాసిన్ అన్నారు

మే 14 లోక్‌సభ సభాపతి ఎన్నిక

ప్రథమ సమావేశం 3 వారాలే జరుగుతుంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 పూర్తనలోక్‌సభ ప్రథమ సమావేశం మూడు వారాలకు మించి వుండక పోవచ్చును

ప్రస్తుతపు కార్యక్రమం ననుసరించి లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకరణకు మే 11 వ తేదీన సమావేశ మవుతుంది మే 12, 13 తేదీలు శెలవులు 14 వ తేదీన సభాపతి ఎన్నిక జరుగుతుంది 15 వ తేదీన రాష్ట్రపతి రెండు సభల సమక్షమ సమావేశంలో ప్రసంగిస్తారు సమావేశం మే 31 తో పూర్తి కావచ్చును

ఆగస్టువరకు పరిపాలనకు కావలసిన ధనమును పాతలోక్ సభ మంజూరు చేసి సంవత్సర బడ్జెటును సమగ్రంగా పరిశీలించి ఆమోదించటానికి లోక్ సభ మరల జూలైలో సమావేశం కావచ్చు

పంజాబ్‌లో కైరాన్ ప్రభుత్వం

7 గురుమంత్రుల ప్రమాణ స్వీకారం

చండీఘర్, ఏప్రిల్ 9 పంజాబులో సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ముఖ్య మంత్రిగా కొత్త ప్రభుత్వం యివాళ అధికారంలోకి వచ్చింది ఏడుగురు మంత్రులు, అయిదుగురు ఉపమంత్రులు లూ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు

మరోమంత్రి, ఉపమంత్రి తరువాత నియమితులౌతారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ పి పి యస్ సింగ్, వీరిచేత ప్రమాణం చేయించారు

క్రిందివారు మంత్రులుగా నియమితులైనారు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ వీరిచేత ప్రమాణం చేయించారు

క్రిందివారు మంత్రులుగా నియమితులైనారు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ (ముఖ్య మంత్రి), పండిత మోహన్‌లాల్, గ్యానీ కర్తార్‌సింగ్, సర్దార్ గ్యాన్‌సింగ్ రాణేవాలా, శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్, మాస్టర్ గుర్బంత్ సింగ్ (హరిజన్), రావ్ బిరందర్ సింగ్

ఉపమంత్రులు, ఆచార్య యశ్వంత్ రాయ్ (హరిజన్), డాక్టర్ శ్రీమతి పరశాకపూర్, శ్రీ యశ్‌పాల్, శ్రీ దర్శన్ సింగ్ (హరిజన్), శ్రీ బహార్సీ దాస్

బక్షి పరశాకసింగ్ అరవ ఉపమంత్రిగా తరువాత ప్రమాణ స్వీకారం చేస్తారు

శాఖలవిభజన తరువాత జరుగుతుంది

అస్సాం శాసన సభ కాంగ్రెస్ పార్టీ

పోటీ తప్పించే ప్రయత్నం

షిల్లాంగ్, ఏప్రిల్ 8 నాయకుని ఎన్నుకొనుటకుగాను అస్సాం శాసన సభా కాంగ్రెసు పక్షం సభ్యులు ఖుర్వారం ఇక్కడ సమావేశం కానున్నారు

డెత్తో ఒకమంది సభ్యులుగల ఈ పక్షంలో ప్రస్తుతం నాయకత్వానికి ముగ్గురు కనిపిస్తున్నారు వారు ప్రస్తుత ఉపనాయకుడు శ్రీ విష్ణురాంమేధీ, పూర్వపు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ దేవేశ్వరశర్మ, అఖిల భారత కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ మహేంద్రమోహన్ చౌదరి నాయకత్వం ఎన్నికకు పోటీ తప్పించేందుకు శ్రీ చౌదరిపేరును సూచించటం జరిగింది ప్రస్తుతం శాసనసభ్యుడు కాకపోయినా ఏకగ్రీవంగా శాసనసభ్యుడు కాకపోయినా ఏకగ్రీవంగా శాసనసభ్యుడు కాకపోయినా శ్రీ చౌదరి సుముఖంగా వున్నారు.

ఇది ఇల్లా వుండగా కొత్తగా ఎన్నికయిన సభ్యులు చాలమంది ఇక్కడికి చేరారు నాయకుని ఎన్నికను పర్యవేక్షించుటకు అధిష్ఠానవర్గం నియమించిన శ్రీ శ్రీమన్నారాయణ్ రేపు ఇక్కడికి రానున్నారు.

రాజస్థాన్ మంత్రి మండలి

జాబితా తయారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 ప్రస్తుతానికి ఆరుగురు మంత్రులూ, అయిదుగురు ఉపమంత్రులతో రాజస్థాన్ మంత్రి మండలి ఏర్పడేట్టున్నదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది ఎందరు మంత్రు లుండాలో ఎవరెవరిని మంత్రులుగా తీసుకోవాలనే విషయాలను కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో రాజస్థాన్ శాసనసభా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఆర్ మోహన్‌లాల్ సుఖాడియా చర్చించారు మంత్రుల పేర్ల జాబితాను కాంగ్రెసు అధిష్ఠాన వర్గం రేపు పంపాలానికి సిద్ధంచేసి శ్రీ సుఖాడియాకు అందచేస్తుందట రాజస్థాన్ కొత్త మంత్రివర్గం బహుశా రెండు మూడు రోజులలో ప్రమాణ స్వీకారం చేస్తుంది

మున్ముందు రాజస్థాన్ మంత్రుల సంఖ్యను 11 వరకూ ఎక్కువ చేయడానికి అధిష్ఠానవర్గం అంగీకరించవచ్చునట రాష్ట్రశాసనసభా కాంగ్రెసులోని కొత్త సభ్యుల శక్తిసామర్థ్యాలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ ఏర్పాటుకు అంగీకరించారు. అదికాక కొత్తవారిని మంత్రులుగా తీసుకునేముందు పార్టీలోని వర్గాలను నిలుపుకుంటూ వరకూ తొలగించడానికి ఈ వ్యవధిని కాంగ్రెసు అధిష్ఠానవర్గం వినియోగించుకోవచ్చు

ప్రస్తుత మంత్రి మండలి మంచే ముఖ్య మంత్రితో సహా ఆరుగురిని మంత్రులుగా ఇప్పుడు తీసుకుంటారట ఇదివరకటి ముఖ్యమంత్రి శ్రీ తికరాం పాలీవాల్‌ను మంత్రిగా తీసుకుంటారనే వదంతులను ఖండిస్తున్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్, మౌలానాఆజాద్ పండిత పంత్ శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లను విడివిడిగా శ్రీ ఖాదియా కలుసుకుని మాట్లాడారు.

శ్రీ ఇ ఎం శంకరన్ నంబూద్రిపాద్ నాయకత్వాన కేరళరాష్ట్రంలో ఏర్పడిన కమ్యూనిస్టు మంత్రివర్గంచేత ఈ నెల 5-వ తేదీన తిరువేంద్రం రాజభవనంలో గవర్నర్ శ్రీ వి రామకృష్ణరావు ప్రమాణస్వీకారం చేయించారు

బీహారు ముఖ్యమంత్రిగా మళ్లీ శ్రీకృష్ణ సిన్హాయే

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ ఎన్నిక. అనుగ్రహ నారాయణ్ ఓటమి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 బీహార్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా తిరిగి డా॥ శ్రీ కృష్ణసిన్హా ఎన్నిక అయినారు

ఈ ఎన్నికలో డాక్టర్ సిన్హాతో శ్రీ అనుగ్రహ నారాయణ సిన్హా పోటీ చేశారు డా॥ సిన్హాకు 145 ఓట్లు శ్రీ అనుగ్రహ నారాయణ్‌కు 109 ఓట్లు వచ్చాయి

ఎన్నిక జరిగిన తర్వాత ఓటు పెట్టెలను ఢిల్లీకి తీసుకువచ్చి ఇక్కడ శ్రీ పి పి విశ్వాస్, శ్రీ ఎం ఎం చౌదరి శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీమతి ఇందిరా గాంధీల సమక్షంలో ఓట్లను లెక్కపెట్టారు

పాట్నాలో నే వీటిని లెక్కపెడితే, ప్రదర్శనలు, తగాదాలు అవ్వి జరిగే అవకాశం వుంది అందువల్ల నే ఇక్కడ లెక్కపెట్టారు

పాట్నాలో జరిగిన ఈ నాయకుని ఎన్నిక సమావేశానికి 257 మంది శాసన సభ్యులు హాజరయినారు. అంతా ఓటు చేశారుగాని 8 ఓట్లు చెల్లలేదు ఢిల్లీలో ఓట్లలెక్క అయిన అనంతరం శ్రీ సత్య నారాయణ్ సిన్హా ఫలితాన్ని ప్రకటించారు

శ్రీ కృష్ణసిన్హా హామీ

పాట్నాలో ఈఫలితం తెలియగానే శ్రీఅనుగ్రహనారాయణసిన్హా డా॥సిన్హాను కలుసుకొని, పార్టీ నాయకుని స్థానానికి ఎన్నిక అయినందుకు ఆయన్ను అభినందించారు

ఈ ఫలితం సంగతి తెలియగానే డా॥ శ్రీ కృష్ణసిన్హా ఇల్లా అన్నారు రాష్ట్రం కాంగ్రెస్‌ను ఎన్నుకొని, ఆ సంస్థయందు విశ్వాసాన్ని చూపించింది కాంగ్రెస్ శాసనసభ్యులు నన్ను నాయకుణ్ణిగా ఎన్నుకొని, నా యందు విశ్వాసం చూపించారు నేను నా నాయకత్వపు రాష్ట్రం క్షేమంకోసం కృషిచేసి, నాయందు ఈ విశ్వాసాన్ని వుంచడం సబబే అని రుజువుచేస్తాను

నిర్ణయాన్ని శిరసావహిస్తానని అనుగ్రహనారాయణ్

శ్రీ అనుగ్రహనారాయణ్ సిన్హా ఇల్లా అన్నారు ఇందులో వ్యక్తిగతమైన విరోధం ఏమీలేదు శాసనసభ్యుల నిర్ణయానికి నేను బద్ధుణ్ణయివుంటాను అంతా కాంగ్రెస్ సభ్యులమే అందరము డా॥ సిన్హాను అనుసరిస్తాము

ఉపరాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమం

అభ్యర్థి పత్రాలకు ఏప్రిల్ 18 దాకాగడువు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు కార్యక్రమం నిర్ణయించి ఎన్నిక కమిషన్ ప్రకటించింది

ఈ ప్రకటన ననుసరించి అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేయుటకు గడువు ఏప్రిల్ 18, పరిశీలన ఏప్రిల్ 20, ఉపసంహరణకు ఏప్రియల్ 28, ఎన్నిక మే 11

లోక్‌సభ కార్యదర్శి శ్రీ యం యన్ కౌల్‌ను ఎన్నికోద్యోగి గనూ ఉప కార్యదర్శి శ్రీ యస్ సి నందిని సహాయ ఎన్నికోద్యోగిగనూ ఎన్నిక కమిషన్ నియమించింది

మద్రాసు, ఏప్రిల్ 10

"పాఠశాలల్లో మతబోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని" ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారు మూచించారు శ్రీ రాజమన్నారు త్యాగరాయనగరంలోని విద్యోదయ పాఠశాల తృతీయ వార్షికోత్సవంలో అధ్యక్షత వహించారు శ్రీ కె పరమేశ్వరి జాతీయ పతాకం ఆవిష్కరించారు.

మహారాష్ట్రలో కాంగ్రెసు ఓటమి

ద్విభాషా రాష్ట్ర నిర్మాణం ఫలితంకాదు

మళ్లీ మార్పు తగదని రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 9 పార్లమెంటు ఆమోదించినట్లు బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగానే ఉంచాలని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం పునరుద్ఘాటించింది ఈ ఏర్పాటును ప్రజలకు నచ్చజెప్పడానికి కాంగ్రెసువారు పూనుకోవాలని కూడా వీరు హెచ్చరించారు

కాంగ్రెసుతో పోటీచేసిన ప్రతిపక్షాలకు సమష్టిగా ఆర్థిక, సాంఘిక ప్రణాళిక ఏమీలేదనీ, కాంగ్రెసుపై గల ఆక్రమణతో ఆవేశపూర్వకమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి మాత్రమే ఈ పక్షాలు దోహదం చేశాయనీ, అందువల్ల, ఇలాంటి పరిస్థితులలో జరిగిన ఎన్నికల ఫలితాలను బట్టి, ప్రజల నిర్ణయం ద్విభాషా రాష్ట్రానికి వ్యతిరేకముగా ఉన్నదని చెప్పడానికి వీలులేదనీ విరు తీర్మానించారు మహారాష్ట్ర ప్రాంతంలో కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవనం చేసేందుకుగాను 14 మంది గల సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ గిరికర్ తెలిపారు ఈ సంఘానికి ఈయనే అధ్యక్షత వహిస్తారు

ఈ తీర్మానంపై జరిగిన ఓటింగులో శ్రీ యస్ వి గాడ్గిల్ ఒక్కరూమాత్రం తటస్థంగా ఉన్నారని అధికార పూర్వకంగా తెలిసింది తీర్మానాన్ని స్థూలముగా అంగీకరించినా, కొన్ని విషయాలలో మాత్రం ఈయన ఏకీభవించలేదట అందువల్ల ఓటింగులో పాల్గొనలేదు.

ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క ప్రదేశ్ కాంగ్రెసు సంఘం మాత్రమే ఉండాలన్న అఖిల భారత కాంగ్రెసు సంఘపు సూచనను కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ సూచనను అమలు పరచే అక్టోబరునుంచీ ఇక మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రత్యేక ప్రదేశ్ సంఘంగా ఉండదన్న మాట

షోలాపూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు 18 మంది కాంగ్రెసువాదులపై తీసికున్న చర్యను కార్యవర్గం రద్దు చేసింది అలా చర్య తీసికొనే అధికారం ఆయనకు లేదన్నారు ఒక్క జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం మాత్రమే ఈ చర్య తీసికోవచ్చునని శ్రీ దేవగిరికర్ చెప్పారు

మహారాష్ట్రలో జరిగేసానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని కార్యవర్గం నిర్ణయించింది

ఈ తీర్మానాలు శ్రీ దేవకాంతవిజయ సూచన అని ప్రముఖ కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు.

భగత్ సింగ్‌తో పోలిక ఏమిటి?

కేరళఖైదీల విడుదల శ్రీమన్నారాయణ్ విమర్శ

షిల్లాంగ్, ఏప్రిల్ 9 "కేరళ రాష్ట్రంలోని జైళ్ళల్లోఉన్న కమ్యూనిస్టులను భగత్ సింగ్‌లో పోల్చడం వింతగా ఉన్నది విదేశీయుల పరిపాలన నుంచి స్వరాజ్యం సంపాదించడానికయినాసరే హింసా దౌర్జన్య విధానాలను మేము ఆమోదించనే సంగతి అట్లాఉండగా బ్రిటిష్‌వారిపై ఆనాడు భగత్ సింగ్ ప్రాణాలకు తెగించి పోరాటం కొనసాగించగా కమ్యూనిస్టులు ఈనాడు చెబుతున్న రాజకీయ బాధితులు, కాంగ్రెసువారితో సహా ఇతర రాజకీయపార్టీల కార్యకర్తలను చంపిన నేరాలకు న్యాయస్థానాలు శిక్షలు విధించిన వ్యక్తులని శ్రీ గోపాలన్ విస్మరించరాదు" అని పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ్ ఇవాళ్ళ ఇక్కడ అన్నారు

కేరళ కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ విధానాన్ని విమర్శించుతూ శ్రీ శ్రీమన్నారాయణ్ చేసిన ప్రకటనకు బొంబాయి ప్రసంగంలో శ్రీ గోపాలన్ నిన్న చెప్పిన సమాధానాన్ని శ్రీ శ్రీమన్నారాయణ్ ఇవాళ్ళ ఇట్లా విమర్శించారు.

"కమ్యూనిస్టుపార్టీకి చెందిన నేరస్థులను వారు ఈ నాడు భగత్ సింగ్‌తో పోల్చుకుంటున్నారంటే ఆ పార్టీ నాయకులలో దమన స్వభావం బయటపడుతోంది అంటే ఒక్క కమ్యూనిస్టుపార్టీతప్ప దేశంలోని మిగతా రాజకీయ పార్టీలన్నీ తమకు విరోధులని వారు అనుకొంటున్నట్టు కనిపిస్తున్నది దీన్నిబట్టి వారి మనస్సులు ఇంకా విదేశాలమీదనే ఉంటున్నట్లూ, వారి భక్తి ఇంకా దేశంమీదనే నన్నట్టూ కనిపిస్తుంది కమ్యూనిస్టుల మనస్తత్వం ఇట్లా ఉన్నందువల్లనే ప్రాణాలకు తెగించి స్వరాజ్యంకోసం విదేశీ పరిపాలకులతో కాంగ్రెసు పోరాటం సాగించే రోజులలో ప్రజాయుద్ధం అనే సెపాయ కమ్యూనిస్టులు బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయపడడం జరిగింది"

మార్క్సిస్టు సిద్ధాంతం వదిలితే పొలు కల్గుతుంది

పూనే నాను చెబుతున్న రాజకీయ ఖైదీలకు 'హృదయ పరివర్తన' అవకాశం ఇవ్వాలని శ్రీ గోపాలన్ అన్నారు

సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కార కృషిసందర్భంలో హృదయ పరివర్తన గురించి కమ్యూనిస్టు పార్టీ కూడా ప్రస్తావించడం వారు సంతోషం కలిగిస్తోంది అయితే మరి వరకలహాలమే ప్రాతిపదికగా పనిచేసే మార్క్సిస్ట్ సిద్ధాంతానికీ, ఈ హృదయ పరివర్తన సిద్ధాంతానికీ పొత్తు ఏర్పడుతుందో తెలియదు మరి వర్గకలహాలకు ప్రాముఖ్యమిచ్చే మార్క్సిస్టు సిద్ధాంతాన్ని కమ్యూనిస్టు పార్టీ వదలిపెట్టి ఎలాంతమైన, ప్రజాస్వామిక సంప్రదాయాలలో పనిచేయడానికి కమ్యూనిస్టులు సిద్ధమవ్వాలే భారతీయులకూ మావాళ్ళకీ చాలా సేవచేసినవారవుతారు"

సెటిల్‌మెంటు రిజిస్టర్లలో మార్పులు

నిడుదవోలు, ఏప్రిల్ 8 సెటిల్‌మెంటు రిజిస్టర్లలో చేయవలసిన మార్పులను ప్రభుత్వం అదనపు సిబ్బందిని నియమించి చేయించాలనీ, లేకపోతే భూమి శిస్తులేఖలు తయారుచేయటానికి వీలు కలుగదనీ బాపట్ల తాలూకా గ్రామోద్యోగులు ఇటవల శ్రీ బాయని సుబ్బారావు అధ్యక్షతనను సమావేశమై ప్రభుత్వానికి మనవి చేశారు

సమావేశాన్ని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి ప్రారంభించారు సుమారు 150 మంది గ్రామోద్యోగులు హాజరయ్యారు తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ పి ఎస్ ఆర్ ఆంజనేయులు నివేదిక సమర్పించారు శ్రీయుతులు ఎం వి సుబ్బారావు, కె వి సుబ్బారావు గ్రామోద్యోగుల కష్టనష్టాలను వివరించారు

రాష్ట్ర ప్రభుత్వం జాన్ గెజెటెడ్ ఉద్యోగులకు అదనంగా మరో రు 6 కరువుభత్యం ఇవ్వాలని చేసిన నిర్ణయాన్ని గ్రామోద్యోగులకు కూడా వర్తింపచేయనందుకు నిరసన తెల్పుతూ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు (స్వ వి)

ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

మదనపల్లి, ఏప్రిల్ 8 స్థానిక బోర్డు ఉన్నత పాఠశాల 29 వ వార్షికోత్సవం గత సాయంకాలం శ్రీ ఎ నంజుండప్ప అధ్యక్షతను జరిగినది శ్రీ డబ్లియు శంకరనారాయణరాజు వ్యాసగతి వచనాలు పలికారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి రామయ్యచౌదరి వార్షిక నివేదిక సమర్పించారు శ్రీ పి కృష్ణప్ప వందన సమర్పణ చేశారు

పాఠశాల విద్యార్థులు 'తీతగాడు' నాటకం ప్రదర్శించారు

ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీ టి ఎన్ రమణారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. ఎ రామకృష్ణారెడ్డి థాంయిన్‌షిప్ పతకం గెలుపొందారు (స్వ వి)

దక్షిణ రైల్వే

మద్రాసు బీచ్ గూడ్సు షెడ్

నోటీసు

1957 ఏప్రిల్ 15 వ తేదీనుండి "చిన్న బంగీలలో వలసినంత పొగాకు" మద్రాసు బీచిగూడ్సుషెడ్ నుండి రౌట్టె నిషేధములు లేకుండా నిర్ణీత దినములలో అంగీకరింపబడును ఆ తేదీనుండి మద్రాసు ఎగ్మూరు సేవక్ నుండి చిన్న బంగీల రవాణాకార్యము నిలిపివేయబడును

మద్రాసు బీచి స్టేషనులో సరకుల రవాణాకు నియమించిన దినములు

పరుకు	స్టేషనులు బుక్కింగు దినములు	స్టేషనులు బుక్కింగు దినములు	స్టేషనులు-బుక్కింగు దినములు
	సైదాపేటనుండి విల్లుపురం కండమనాడి నుండి తిరుచిరాపల్లి గూడ్సు, గోల్డకాక్ నుండి బూదలూర్ వరకు దారిలోని బ్రాంచి లైను స్టేషనులు, మరియు తిరుచిరాపల్లి గూడ్సు మీదుగాపోవు బ్రాడ్ గేజ స్టేషనులు	తిరుచిరాపల్లి గూడ్సు షెడ్, తుత్తుకోరిన్, తిరునల్వేలి తిరువేంద్రము సెంట్రల్, గుంటూరు, స్టేషనుల మధ్య యీ మార్గంలోని బ్రాంచి లైనుల మీది స్టేషనులకు నన్నూ సిలన్ గవర్నమెంటు రైల్వే స్టేషనులకున్నూ	విల్లుపురం సైగాం తంజావూరు మూరగాన్సు స్టేషనులకు, ఆలకుడి వరకు దారిలోని బ్రాంచి లైనులమీద స్టేషనులు
సాధారణ పరుకులు	సోమ, గురు వారములు	మంగళ, శుక్ర వారములు	బుధ, శని వారములు
80 అం॥ వరకు పొడుగుగల పరుకులు	సోమవారములు	మంగళవారములు	బుధవారములు
80 అం॥ పైబడిన నిడుపాటి వస్తువులు	సోమవారములు (వారంవిడిచి వారం)	మంగళవారములు (వారంవిడిచి వారం)	బుధవారములు (వారంవిడిచివారం)
నూనె, రంగు ప్రమాదకర మైన పరుకులు	గురువారములు	శుక్రవారములు	శనివారములు

వేగముగా రవాణాచేయు ప్రత్యేక స్కీముక్రింద "చిన్న బంగీలు" పొగాకు బరువులు బుక్ చేయుటకు నిర్ణయించిన దినములు.

దినములు	స్టేషనులు
సోమ, శుక్రవారములు	తిరుచిరాపల్లి గూడ్సు, మధుర విరుదునగర్ మరియు తూతుకోరిన్
మద్రాసు డివిజన్, రాయపురం 30-8-57	డివిజనల్, సూపరింటెండెంటు

రైల్వే పనివారల సమస్యలు

సంప్రదింపులకు జాతీయ సమాఖ్య నిర్ణయం

గోరఖ్‌పూర్, ఏప్రిల్ 9: భారత రైల్వే పనివారల జాతీయ సమాఖ్య (సుదరాసు) పోదారగ మండలి ఇటీవల కతిహార్‌లో సమావేశమై రైల్వేలలో ఏర్పడిన సంకటమును తొలగించటానికి మరోసారు విశ్వప్రయత్నంచేసి చూడాలనీ, సంప్రదింపులు విఫలమైతే కార్మిక వివాద పరిష్కార యంత్రాంగం అమలు జరిపించాలని నిశ్చయించారు

పరిష్కారం కావలసివున్న దాదాపు పండ్రెండు కేసులగూర్చి రైల్వేల మంత్రితో మాట్లాడవలసిందిగా సాధారణ మండలి కార్యదర్శిని కోరింది.

శ్రీ భవాన్‌సింగ్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో భారత రైల్వే పనివారల జాతీయ సమాఖ్య (సుదరాసు)ను పరిగణించాలనీ న్యాయాధీల నిర్ణయానికి శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని న్యాయాధీలు అయ్యం జరిపేటకు కేంద్ర వేతన సంఘం సిఫారసులనుబట్టి కరవుభత్యం ఇవ్వాలని కోరారు



నాటుపొగాకు పండించు రైతులకొక విజ్ఞప్తి

1 నాటు తగులకుండా యుండుటకుగాను పొగాకు కుట్టునపుడు రాళ్ళు మీద ఎండ కట్టునపుడు బాగా గాలితగులుటకుగాను పల్చగా నుండునట్లు చూడవలెను

2 రాళ్ళుమీద నున్న పొగాకు వర్షమునకు తడిసిపోకుండా యుండునట్లు తగు ప్రయత్నము చేయవలెను

3 మండెవేయునపుడు పులికాడ ఏమాత్రము లేకుండా యుండునట్లు చూడవలెను

4 మండేను సరియైన పదునులో వేయవలెను

5 మండెలు అప్పుడప్పుడు తిరుగవేయవలెను అట్లు చేయుటవలన పొగాకు కంతకు పదును ఏక సరాసరిగా నుండుటయే గాక మండెలో వుడుకు పుట్టి అందుమూలముగా పొగాకంతయు బూజు కంపు కొట్టకుండా చేయును

ఇట్లు

పొగాకు పండించు రైతాంగ శ్రేయోభిలాషి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ కీపులలో స్థాపితమైనది)

48 సంవత్సరములుగా ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్నది

నాణ్యమే లాభము, నాణ్యమునే సాదింపుడు,

పరిమాణమును కాదు

ILT 20

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S Radha Krishna at The Andhra Patrika Press 6& 7 Thambu Chetty St Madras 1 Editor S Sambhu Prasad.